بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 5

సంచిక 26

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

25 జూన్ 2020, 03 జుల్ ఖాయిదా 1441, హి.ఖ 25 ఎహ్సాన్ 1399, హి.శ.

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَا تُؤۡتُوا السُّفَہَآءَ اَمۡوَالَکُمُ الَّتِیۡ جَعَلَ اللّٰہُ لَکُمۡ قِیٰمًا وَّارۡزُقُوۡہُمۡ فِیۡہَا وَاکۡسُوۡہُمۡ وَقُوۡلُوۡا لَہُمۡ قَوۡلًا مَّعۡرُوۡفًا ۝ (النساء:6)

“ మీకు ఆధారముగా ఉండ వలయునను అభిప్రాయముతో అల్లాహ్ మీకు ఇచ్చిన ఆస్తిని మూఢులకు అందజేయకుడు. వారికి దాని ఆస్తిలో నుండి భోజనము పెట్టుడు. వారికి వస్త్రముల నిమ్ము. వారికి హితోపదేశము చేయుడు. ” (నిసా: 06).

**అన్యారాధుల అభిమానంను మనస్సులో ఏర్పర్చుకున్నప్పుడే పాపములు పుట్టుకొచ్చును ఆ తరువాత నెమ్మది నెమ్మదిగా మనస్సుపై ఆధిపత్యమును వహించును. పాపముల నుండి కాపాడబడుటకు, రక్షింపబడుటకు మానవుడు మరణంను గుర్తు చేసుకోవలెను. ఆపై దేవుని సృష్టిలో ఉన్నటు వంటి అద్భుతాలను శ్రద్ధతో పరీక్షించవలెను. ఎందుకనగా అలా చేసినచో దేవుని పట్ల ప్రేమాభిమానాలు మరియు విశ్వాసములు వృద్ధి చెందుతాయి. దేవుని ప్రేమ మనస్సులో స్థిరపడిపోయినచో, ఆ ప్రేమ పాపములను స్వయముగా కాల్చి బూడిద చేస్తుంది.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

పాపము యొక్క వాస్తవికత మరియు దాని నుండి రక్షించబడు మార్గాలు:

పాపములకు ఎందుకు పాల్పడుతారు? అనే విషయాన్ని గూర్చి నేను ఇక్కడ తెలుపదలిచాను. ఈ ప్రశ్నకు ఒక సాధారణమైన పదాలలో సమాధానము ఇవ్వదలచినచో ఆ సమాధానము ఇలా ఉండును. అన్యారాధుల పట్ల అభిమానం మానవుని హృదయంలో స్థిరపడిపోయినచో, అట్టి అన్యారాధన తళతళలాడే పరిశుభ్రమైన అద్దం వంటి మనస్సుకు త్రుప్పుల పట్టుతుంది. ఫలితముగా నెమ్మది నెమ్మదిగా అంధాకారము అలుముకుంటుంది. అలా ఏర్పడిన దూరము పటిష్టమై అతనిని దేవుని నుండి దూరము చేస్తుంది. ఈ ప్రక్రియే అన్యారాధనకు మూలమవుతుంది. కాని మనస్సులో అల్లాహ్ తాలా కేవలం అల్లాహ్ తాలా ప్రేమాభిమానాలు స్థిరపడిపోయినచో అవి ఆ దూరాన్ని అంతమొందించి కేవలం తన కోసమే అల్లాహ్‌ను ఎన్నుకుంటుంది. ఆపై ఆ అభిమానంలో నిశ్చలస్థితి ఏర్పడుతుంది. అలా అది తన పూర్వ స్థితికి చేరుకుటుంది. ఏదేని అవయవం విరిగిపోయిన తరువాత మరల జోడిస్తున్నచో చాలా బాధ కల్గుతుంది. కాని విరిగిపోయిన అవయవం వలన చాలా బాధ కల్గుతుంది. దానిని సరిచేసి జోడించినచో అది కృతిమమైనప్పటికి కొంత మేరకు తృప్తిని కల్గిస్తుంది. కాని అవయవం అలాగే విరిగిపోయి ఉన్నచో చివరికి దానిని కోసి వేరు చేయవలసిన సమయం కూడ వస్తుంది. కావున ఈ విధముగానే స్థిరత్వం కొరకు ముందుగా ప్రారంభ దశలో, స్థాయిలో ఆ స్థాయికి తగిన బాధలు ఎదురవుతాయి. కాని వాటిని ఎదుర్కొన్నచో చివరికి ఒక శాశ్వతమైన తృప్తిని, ఆనందాన్ని ఏర్పరుస్తుంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు ఫస్తకిమ్ కమా ఉమిర్త (హూద్:113) అనే ఆదేశం అందినప్పుడు వారికి ఏ ఒక్క తెల్ల వెంట్రుక ఉండేది కాదనే విషయాన్ని పొందుపర్చడం జరిగింది. కాని ఆ తరువాత తెల్ల వెంట్రుకలు రావడం ప్రారంభించాయి. అప్పుడు హుజూర్ (స) హూద్ అధ్యాయము నన్ను వృద్ధుడిని చేసిందని తెల్పినారు.

మొత్తానికి మానవుడు మరణిస్తాను అనే భావాన్ని ఏర్పర్చుకోనంత వరకు అతడు సత్కార్యముల వైపు మ్రొగ్గుచూపడు. అన్యారాధుల అభిమానంను మనస్సులో ఏర్పర్చుకున్నప్పుడే పాపములు పుట్టుకొచ్చును ఆ తరువాత నెమ్మది నెమ్మదిగా మనస్సుపై ఆధిపత్యమును వహించును అనే విషయాన్ని నేను తెలియజేశాను. కావున పాపముల నుండి కాపాడబడుటకు, రక్షింపబడుటకు మానవుడు మరణంను గుర్తు చేసుకోవలెను. ఆపై దేవుని సృష్టిలో ఉన్నటు వంటి అద్భుతాలను శ్రద్ధతో పరీక్షించవలెను. ఎందుకనగా అలా చేసినచో దేవుని పట్ల ప్రేమాభిమానాలు మరియు విశ్వాసములు వృద్ధి చెందుతాయి. దేవుని ప్రేమ మనస్సులో స్థిరపడిపోయినచో, ఆ ప్రేమ పాపములను స్వయముగా కాల్చి బూడిద చేస్తుంది.

పాపముల నుండి కాపాడబడుటకు రెండవ మార్గం మరణంను గుర్తు చేసుకోవడం: ఒకవేళ మానవుడు మరణంను గుర్తు చేసుకున్నచో అతడు ఇలాంటి చెడు అలవాట్ల నుండి నిర్లక్ష్యపు వైఖరీల నుండి దూరముండును. ఫలితముగా అల్లాహ్ తాలాపై అతనికి ఒక నూతన విశ్వాసం ఏర్పడుతుంది. అలా తన పూర్వపు పాపములపై ప్రాయశ్చిత్తము చేసుకొను, పాశ్చాత్తాపము చెందు అవకాశం ఏర్పడుతుంది. మానవుడు ఒక నిస్సహాయ జీవి. అంతకు మించి ఏముకున్నది?. కేవలం ఒక శ్వాసపై ఆధారపడి యున్నాడు. అలాంటప్పుడు అతనికి పరలోక జీవితంపట్ల చింతన ఎందుకు ఉండడం లేదు. మరణం అంటే ఎందుకు భయం కలుగడం లేదు. ఎందుకు మనోవాంచలను, జంతువు ఉద్రేకాలను అనుసరిస్తూ, బానిసగా మారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నాడు. హిందువులకు కూడ మరణ భయం పట్టుకోవడాన్ని నేను చూశాను. బటాలకు చెందిన కిషన్ చెంద్ అనే వ్యక్తికి సుమారు 70 నుండి 72 సంవత్సరాల వరకు ఉంటాయి. ఆ వయస్సులో అతడు ఇళ్ళు వాకిలిని వదిలి కాశికి వెళ్ళి పోయాడు. చివరికి అక్కడే మృతి చెందాడు. అతడు ఇలా ఎందుకు చేశాడనగా అక్కడ మృతి చెందినచో మోక్షం లభిస్తుందని అతడు భావించాడు. వాస్తవానికి అతని ఆలోచనలు తప్పు. కాని అతడు చేసిన పని నుండి మనం ఒక గుణపాఠంను నేర్చుకోవచ్చును. అదేమనగా అతనికి మృత్యు భయం ఏర్పడింది. ఆ మృత్యు భయమే మానవున్ని ప్రాపంచిక భోగభాగ్యాలన్నింటిలో లీనమైపోవడం నుండి మరియు దేవుని నుండి దూరముగా వెళ్ళకుండా చేస్తుంది. కాని కాశిలో మరణిస్తే మోక్షం లభిస్తుందనే ఆలోచన అతని మనస్సులో ఉన్నటు వంటి అన్యారాధనల ప్రభావ ఫలితమే. కాని ముసల్మానులు చివరికి హిందువుల వలే మృత్యు భయాన్ని కల్గి ఉండకపోవడంను చూసినచో నాకు చాలా బాధ వేస్తుంది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను చూడండి. కేవలం ఫస్తకిం కమా ఉమిర్త (హూద్: 113) అను ఒకే ఒక్క ఆదేశం వారిని వృద్ధుడిని చేసింది. పరలోకమును గూర్చి ఎంతటి చింతన ఉండెనో. వారికి ఈ స్థితి ఎందుకు కల్గింది?. కేవలం వారి నుండి మనం ఆదర్శనంను ఎంచుకోవడం కోసమే. లేనిచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్రమైన, పరిశుద్ధమైనజీవితాన్ని మించిన మరేదైన ఆధారము ఉన్నదా?.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

నేను పడిపోయినందున గాయాలు తగిలిన సందర్భమున తమ హృదయపూర్వక ప్రేమాను రాగాలను వ్యక్తపరచి, ఎంతో దు:ఖముతో దుఆలు చేసిన అహ్మదీయులందరికి మొట్టమొదట నేను కృతజ్ఞతలు తెలుపదలచితిని. అల్లాహ్ తఆలా తామందరికి దీని ఉత్తమ ప్రతిఫలము నొసంగుగాక! వినయ విధేయతలలో పెంచునుగాక!.

మనము అనుక్షణం అల్లాహ్ తఆలా శుభమునే యాచించవలెను. అతని ముందు మోకరిల్లవలెను. నేడు మనము గడుపుతున్న రోజులలో ప్రత్యేకంగా అల్లాహ్ తఆలా ముందు మోకరిల్లవలసిన అవసరమున్నది. ఈ పరిస్థితులలో జమాఅత్ సభ్యులు అల్లాహ్ తఆలా ముందు మోకరిల్లుటకు చాలా శ్రద్ధ కలిగివున్నారని ఇంగ్లాండ్ నుండి నివేధికలు అందుతున్నవి. ఇతర దేశముల నుండి కూడ నివేధికలు వస్తున్నవి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ముస్లిం అగుట కాకపోవుట లేదా మతపరమైన తప్పుల శిక్ష పునరుత్థాన దినమున జరుగును. కాని అశాంతి, పీడనము, హక్కుల ఉల్లంఘన, దైవదాసులను అవమానపర్చుట ఇవన్నియు ఆందోళన కలిగించే విషయములు. వీటిని అల్లాహ్ తఆలా ఇప్పుడే చూడును. దుఆ చేయుట, ప్రపంచమునకు ఉపదేశించుట, తమ స్థితులను మెరుగుపరచుకొనుట మన కర్తవ్యము.

మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ పరంపరలో చేరిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన శిష్యులుగా పరిగణింపబడాలి. అలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గాని స్వచ్ఛమైన సేవకుని బైఅత్‌లో చేరి ఆం హజ్రత్ సల్లల్లాహు గారి నిజమైన శిష్యులుగా పరిగణింప బడడంలోనే మన జీవిత పరమార్థం గలదు. కావున వారి ఆదర్శప్రాయమైన జీవన విధానాన్ని తమ శక్తి సామర్థ్యములన్నింటితో అనుసరించుటకు ప్రయత్నించవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశమును మనలో ప్రతి ఒక్కరికి గుర్తించు శక్తి అల్లాహ్ తాలా ఇచ్చునుగాకా!. అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త హజ్రత్ ఖాతముల్ అన్బియా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల గల అభిమానం అన్ని అభిమానాలపై ఆధిక్యతను చూపుగాకా!. స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను అనుసరించు భాగ్యము మనందరికి కల్పించుగాకా!.

ఓ మా సకల లోకాల సంరక్షకుడా! నేను నీ ఉపకారములకు కృతజ్ఞతలు చెల్లించలేను. నీవు చాలా కరుణామయుడవు, దయా మయుడవు. నీ అసంఖ్యాకమైన ఉపకారములు నాపై గలవు. నేను నాశనం కాకుండా ఉండుట కోసం నా పాపములను క్షమించుము. నాకు జీవితం లభించుట కొరకు నా హృదయంలో నీ స్వచ్ఛమైన ప్రేమాభిమానాలను కల్పించుము. నా లోపాలను కప్పి పుచ్చుము. నీ ప్రీతి పాత్రులను పొందునట్టి సత్కార్యములు నాతో చేయించుము. నీ క్రోధము నాపై పడకూడదని నేను నీ వైభవోపేతమైన కరుణతో నీ శరణు కోరుచున్నాను. కరుణించుము, కరుణించుము, కరుణించుము. ఇహపరలోకాల ఆపదల నుండి నన్ను కాపాడుము. ఎందుకనగా ప్రతి కరుణా అనుగ్రహం నీ ఆధీనంలోనే ఉన్నది. (ఆమీన్).

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ రమజాన్ మాసపు చివరి జుమా ఇది. ఈ మాసంలో మనం చేసినటు వంటి సత్కార్యములను లేదా మనలో కల్గించుకున్నటు వంటి మార్పులను ఎల్లప్పుడు కొనసాగించు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు అందించుగాకా! ఈ దుఆలన్ని మన పక్షంలో ఆమోదించబడును గాకా!.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 22 మే 2020,(22 హిజ్రత్ 1399 హి.ష) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

నేను పడిపోయినందున గాయాలు తగిలిన సందర్భమున తమ హృదయపూర్వక ప్రేమాను రాగాలను వ్యక్తపరచి, ఎంతో దు:ఖముతో దుఆలు చేసిన అహ్మదీయులందరికి మొట్టమొదట నేను కృతజ్ఞతలు తెలుపదలచితిని. అల్లాహ్ తఆలా తామందరికి దీని ఉత్తమ ప్రతిఫలము నొసంగుగాక! వినయ విధేయతలలో పెంచునుగాక!. నేటి కాలములో అల్లాహ్ తఆలా కొరకు, అల్లాహ్ తఆలా ఆదేశము మేరకు పరస్పర ప్రేమానురాగాలు, ప్రత్యేకంగా వర్తమాన ఖలీఫాతో వినయ విధేయతల ఉదాహరణలు అహ్మదియ్యా జమాఅత్‌లో మాత్రమే గలవు. రెండు వైపులలో వున్న ఈ అభిమానము కూడ అల్లాహ్ తఆలా పుట్టించినదే. ఎవరు మరొరి కొరకు ఎక్కువ ప్రేమ కలిగివున్నారో ఇక్కడ తెలియనే తెలియదు. జమాఅత్ సభ్యుల ప్రేమ ఖిలాఫత్ పట్ల అత్యున్నత స్థాయికి చేరినదని కొన్ని సార్లు అనిపిస్తుంది. కొందరి విషయములను గమనించినచో వర్తమాన ఖలీఫాకు సభ్యులతో వున్న ప్రేమ ప్రమాణానికి సమాననంగా కొందరిలో లేదని అర్థమవుతుంది. సరాంశమేమనగా ఇది రెండు వైపుల వున్న ప్రేమ, రెండు వైపుల వున్న సంబంధము. నేను చెప్పినట్లు దీని ఉదాహరణ ప్రాపంచిక సంబంధములలో కనిపించదు. వర్తమాన ఖలీఫా మరియు సంస్థ రెండు నామములు గల ఒకే ఉనికి అని చెప్పిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిహుల్లాహు తఆలా వాక్యము నాకు చాలా నచ్చుతుంది. మీ దుఆల ఆమోదము ఫలితముగనే గాయాలు తొందరగానే తగ్గిపోయినవి. వైద్యులు నాకిట్లు తెలిపారు. ముఖముపైన అయ్యే గాయాలు త్వరలోనే తగ్గిపోతాయి. కాని ఇంత త్వరగా తగ్గిపోతాయనే ఊహ నాకు కూడ లేకుండెను. వారికి నేనిట్లు చెప్పితిని. చికిత్స చేయాల్సిందే. కాని అహ్మదీయులు చేస్తున్న దుఆలే అసలైన విషయము. నేను కూడ ఆలాగే ఆలోచిస్తుంటిని. చాలా గాయాలున్నవి. వీటి గట్టిపడిన చర్మం ఊడిపోవడానికి కనీసం రెండు వారాలు పడుతుంది. అనంతరం బహుశ గాయాల కొన్ని మచ్చలు కూడ వుండిపోవును. కాని అల్లాహ్ తఆలా కృపానుసారము ఏడు, ఎనిమిది రోజులలోనే మొత్తం మచ్చలు లేకుండా తగ్గిపోయాయి. ఈ గాయాల వలన నాకు ఎదురైన అనుభవము అనగా మర్హమె ఈసా (పట్టి) గురించి కూడ నేను చెప్తాను. కొంత కాలము క్రితం దానిని మీర్ మహ్‌మూద్ అహ్మద్ గారు సిరియాని ఔషధము ప్రకారము సిద్ధము చేసి నాకు పంపించారు. దానిని నేనిప్పుడు ఉపయోగించాను. ఇదే విధంగా హోమియోపేతిక్ క్రీమ్ కేలండూలా కూడ ఉపయోగించాను. అన్నిటిని మించి అల్లాహ్ తఆలా శుభమే. అతడే స్వస్థత కల్పించును. అవసరమొచ్చినప్పుడు ఇతరులు కూడ ఉపయోగించుకోవచ్చునని నేను కొన్ని మందులను ప్రస్తావించాను. గాయాల ప్రభావాలను అల్లాహ్ తఆలా త్వరగా దూరము చేయాలని వాటి దుష్పరి

ణామాలను తొలగించాలని కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తఆలా శుభమే అసలైన విషయము. అది దుఆల ద్వారా లభించును. నాకింకా గుర్తున్నది. కొంత కాలము క్రితం నా భుజంలో, చేతిలో చాలా నొప్పి వుండెను. చెయ్యి లేపడమే కష్టమయ్యెను. రెండవ చెయ్యి సహాయము తీసుకోవలసి వచ్చెను. ఇక్కడున్న స్పెషలిస్ట్ వైద్యునికి చూపించాను. ఈ నొప్పి ఆరు వారాల నుండి మూడు, నాలుగు నెలల వరకు వుండునని అతడనెను. కాని కొన్ని రోజుల తర్వాత అతడు మరల పరీక్షించెను. అల్లాహ్ తఆలా కృపానుసారము 90 శాతం తగ్గిపోయెను. అతడు చాలా ఆశ్చర్యమును వ్యక్తపరచెను. లక్షలాది మంది దుఆలు చేస్తున్నప్పుడు అల్లాహ్ తఆలా ఇలాగే కనికరిస్తాడని అతనికి నేను చెప్పివుంటిని. ఆ ఆంగ్లేయుడు ఇట్లనెను. నేను కూడ క్రైస్తవుడనే. మా కుటుంబము కూడ మతపరమైనదే. దుఆలపై నాకు కూడ నమ్మకమున్నది. ఇది కూడ నిశ్చయముగా దుఆ వల్లనే సాధ్యమైయినది.

మనము అనుక్షణం అల్లాహ్ తఆలా శుభమునే యాచించవలెను. అతని ముందు మోకరిల్లవలెను. నేడు మనము గడుపుతున్న రోజులలో ప్రత్యేకంగా అల్లాహ్ తఆలా ముందు మోకరిల్లవలసిన అవసరమున్నది. ఈ పరిస్థితులలో జమాఅత్ సభ్యులు అల్లాహ్ తఆలా ముందు మోకరిల్లుటకు చాలా శ్రద్ధ కలిగివున్నారని ఇంగ్లాండ్ నుండి నివేదికలు అందుతున్నవి. ఇతర దేశముల నుండి కూడ నివేదికలు వస్తున్నవి. లాక్ డౌన్ వలన కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా తమ తమ గృహములలో సమూహంగా నమాజ్ చదువుటకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దర్స్ (ధార్మిక పాఠాలు) కూడ జరుగుతున్నవి. ఏదో ఒక పుస్తకము, హదీస్, ఖుర్ఆన్ పాఠము వింటున్నారు. దీని వలన జ్ఞానము పెరుగుతున్నది. పిల్లలు కూడ ధార్మిక విద్య పొందుతున్నారు. అల్లాహ్ తఆలా పట్ల విశ్వాసము అధికమగుతుంది. అల్లాహ్ తఆలా కృపానుసారము ఇంతలోనే రమజాన్ కూడ వచ్చినది. ప్రార్థన వైపు ప్రజలకు కలుగుతున్న శ్రద్ధ మరింత పెరిగెను. ఇప్పుడీ రమజాన్ అయితే ముగుస్తున్నది. లాక్ డౌన్ గురించి ప్రభుత్వములు కొన్ని సడలింపులు ఇచ్చుటకు సంకల్పించుచున్నవి. కొన్ని ప్రభుత్వములు కొన్ని చోట్ల సడలింపులు ఇచ్చినవి కూడ. నిబంధనలతో కూడిన సడిలింపులు ప్రభుత్వము ఇచ్చినందున వాటిని ప్రతి అహ్మది తప్పక పాటించవలెను. కాని అన్నిటికంటే మించిన విషయము ప్రతి ఒక్క అహ్మదీ గుర్తుంచుకోవలసినదేమనగా వ్యాపారములకు అనుమతి, బయటకు వెళ్లుటకు సడలింపు, రమజాన్ మాసము గడిచిపోవుట వలన ఒక అహ్మదీ అనుసరించిన ప్రార్థన, పుణ్యములను విడిచిపెట్టకూడదు లేదా తగ్గించకూడదు. మస్జిదులకు వెళ్లే అనుమతి లభించేంత వరకు పుణ్యములను, నమాజులను సమూహంగా నలువుటను వీడకూడదు. వాటిని కొనసాగించవలెను. మస్జిదులకు వెళ్లే అనుమతి లభించినప్పుడు గతము కంటే ఎక్కువ తమకు విధించుకోవలెను. స్త్రీలు గృహములలో నమాజుల కొరకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవలెను. తద్వారా పిల్లలు కూడ వారి ఉదాహరణలను గుర్తుంచుకోగలరు. అల్లాహ్ తఆలాపై వారి నమ్మకము కూడ పెరుగును. ఇండ్లలో కొన్ని నిమిషముల కొరకు ధార్మిక పాఠాలు కూడ చెప్పుకోవలెను. తద్వారా ధార్మిక జ్ఞానము కూడ పెరుగును. విద్య. విజ్ఞానము అధికమగును. ఇదే విధంగా ఎమ్.టి.ఏ ప్రసారాలను కూడ తిలకించవలెనని నేనింతకు ముందే చెప్పినాను.

లాక్ డౌన్ తర్వాత లేదా రమజాన్ తర్వాత మనలోని ఎవ్వరు ఈ పుణ్యములను విస్మరించకూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిన ఒక అహ్మది తమలో పవిత్ర మార్పులు కలిగించుకొనుటకు ప్రతిజ్ఞ చేయును. అతడు తన బైఅత్ ప్రతిజ్ఞను మరచిపోకూడదు. కష్టములలో చిక్కొకొన్నప్పుడు అల్లాహ్ తఆలా వైపు మోకరిల్లుతారు, అతని ఆశ్రయములో వచ్చుటకు ప్రయత్నింతురు, అతనిని సహాయము అడుగుతారు, అతనిని గుర్తు చేసుకుంటారు, కాని బాధ దూరమైన వెంటనే అల్లాహ్ తఆలాను మరచిపోవు వారిలో విశ్వాసుడు చేరడు. ఈ కరోనా మహమ్మారి సహజ రోగమా లేక దైవ శిక్షా అనే సందిగ్దంలో కొందరున్నారు. ఇటువంటి ఆపదలు, వ్యాధులు వచ్చినప్పుడు ఒక విశ్వాసి గతము కంటే ఎక్కువ అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లును. ఇదేమిటనే అన్వేషణలో మాత్రమే వుండకూడదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలమైన ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో అల్లాహ్ తఆలా అనేక వాగ్దానములు చేసెను. అవి పూర్తి అగుచున్నవి, భవిష్యత్తులో కూడ అగును. హెచ్చరికతో కూడిన కోణములున్నచో ఒక విశ్వాసి గతము కంటే ఎక్కువ భయానికి గురై తమ విశ్వాసము, నమ్మకమును పటిష్టపరచుకొని తమ శుభాంతము కొరకు దుఆ చేయవలెను. సంభవిస్తున్న ఈ ఆపదలు, ఇబ్బందులకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలముతో గట్టి సంబంధమున్నదని నేను ఇంతకు ముందు అనేక సార్లు చెప్పాను. కావున మనము మన విశ్వాసము, నమ్మకము, శుభాంతము కొరకు చాలా దుఆలు చేయవలెను. ప్రపంచమును రక్షించుకొనుటకు సైతం చాలా దుఆలు చేయవలెను. ప్లేగు మహమ్మారి ఒక సంకేతముగా బహిర్గతమగునని అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంనకు చెప్పినప్పుడు అతి కలతతో వారు ప్రపంచము కొరకు దుఆలు చేసేవారు. మూసివేసిన తలుపుల సంధుల నుండి వెలువడిన వారి దుఆల ధ్వనిని విన్న వారిట్లు చెప్తారు. ఎంత వ్యాకులత, కలతతో దుఆ చేసేవారనగా పొయ్యిపై పెట్టి వున్న కుండలో నీళ్లు ఉడుకుతున్నట్లు చప్పుడు వచ్చేది. మానవజాతిని రక్షించాలని వారు దుఆ చేసేవారు. వారి కొరకు సంకేతమని అల్లాహ్ తఆలా చెప్పినను ప్రజల పట్ల కరుణ, సానుభూతి వారికి అధికంగా వుండెను. వారిని ఈ వ్యాధి, మహమ్మారి నుండి రక్షించుటకు వారు దుఆలు చేసేవారు. వారెంతో రోధిస్తు దుఆలు చేసేవారు. కనుక మనము కూడ వారిని ఆదర్శంగా తీసుకొని దుఆ చేయవలెను.

"సహజ ఆపదలా లేక దైవ శిక్షా" అనే హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ రాబె రహిమహుల్లాహ్ వ్యాసముతో నేడు వ్యాపించిన మహమ్మారిని కొందరు పోల్చుతు దాని గురించి తమ అభిప్రాయాలను కూడ వ్యక్తపరుస్తున్నారు. నేనింతకు ముందు చెప్పినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కాలములో ఆపదలు, ఇబ్బందుల సంఖ్య పెరిగినది. ఇవి సంభవించునని, వానాశనము సస్పృష్టించునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇంతకు ముందే చెప్పివుండిరి. ఇందులో ఎలాంటి అనుమానము లేదు. కాని గత ఖుత్బాలలో నేను చెప్పినట్లు కొందరు విశ్వాసులు కూడ దైవ చట్టము ప్రకారము దీనికి బలైపోతారు. కాని వీరి స్థాయి అమరుల స్థాయి. వీరి అంతము శుభకరమగును. ఒక వ్యక్తి మరణించినప్పుడు అతనిని ప్రజలు పొగిడినచో, అతను అల్లాహ్ హక్కులు, ప్రజల హక్కులు చెల్లించాడని సాక్ష్యమిచ్చినచో, అతనిని ప్రశంసించునో అతడు తప్పక స్వర్గములో ప్రవేశించును. ప్రాపంచికులు మతిస్థిమితం కోల్పోతున్నారు. ఇలా జరుగును. నేడు మనము చూస్తున్న ప్రపంచ స్థితి ఎలా అగుతున్నది. ప్రజలు మాత్రమే కాక పెద్ద పెద్ద ప్రభుత్వములు, తమను తాము గట్టి పర్వతముల వలె దృఢమైన






వారిగా భావించే ప్రభుత్వములు సైతం వాణిజ్య పరంగా, పరిపాలన పరంగా అస్థవ్యస్థమగుతున్నవి. దీని ప్రభావము నుండి తమ పౌరుల దృష్టిని మళ్ళించుటకు చేస్తున్న ప్రయత్నములు మరింత భయానకంగా వున్నవి. అవి వారిని యుద్ధము, ఆర్థిక వినాశనములోకి నెట్టుతున్నాయి. అశాంతిని దూరము చేయుటకు వీరు ప్రయత్నించనంత వరకు వీరు ఒక వినాశము తర్వాత మరొక వినాశనములో కూరుకుపోతారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. ముస్లిం అగుట కాకపోవుట లేదా మతపరమైన తప్పుల శిక్ష పునరుత్థాన దినమున జరుగును. కాని అశాంతి, పీడనము, హక్కుల ఉల్లంఘన, దైవదాసులను అవమానపర్చుట ఇవన్నియు ఆందోళన కలిగించే విషయములు. వీటిని అల్లాహ్ తఆలా ఇప్పుడే చూడును. దుఆ చేయుట, ప్రపంచమునకు ఉపదేశించుట, తమ స్థితులను మెరుగు పరచుకొనుట మన కర్తవ్యము. నేను ప్రస్తావించిన హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె వ్యాసము చాలా పొడుగైనది. కాని ప్రతి అహ్మదీ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా గత జాతులతో ఏమి జరిగినది లేదా ఇప్పుడేమైనది, ఏది వినాశనము ఏది కాదు అని మాత్రమే ఆలోచించకూడదు. నిస్సందేహంగా ఈ విషయములు కూడ ఆందోళన కలిగించేవే. తమ స్థితిగతుల వైపు దృష్టి మళ్ళించవలసినవే. కాని వారు వ్రాసిన విషయముల వైపు దృష్టిసారించవలెను. ఇందులో హెచ్చరిక శుభవార్త గలదని వారు వ్రాసిరి. హెచ్చరిక ఏమనగా కాపాడుటకు అహ్మదియ్యత్ పేరు మాత్రమే సరిపోదు. నిష్ఠాపరత నియమము విధించబడెను. శుభవార్త కోణము ఏమనగా ఆచరణలో వచ్చిన లోపాలను ఒక అహ్మది అతి వేగంగా సరిదిద్దుకొనుటకు ప్రయత్నించును. నామమాత్రముగా బైఅత్ చేసిన వారు అనగా లేబుల్ మాత్రమే తగిలించుకున్నవారు కూడ వారి అలైహిస్సలాం బోధన వైపు తిరిగివచ్చినచో రక్షింపబడుతారు. అల్లాహ్ వైపు తిరిగి వచ్చుటయే వారికి శుభవార్త అగును. లేనిచో ఎలాంటి శుభవార్త లేదు. నేనింతకు ముందు చెప్పినట్లు ఈ రోజులలో కలిగిన ప్రత్యేక శ్రద్ధను ఇక ముందు కూడ కొనసాగించండి. తాము తమ పిల్లలు దైవ హక్కులు ప్రజల హక్కులను చెల్లించుటకు శ్రద్ధ వహించండి. ఎందుకనగా ప్రపంచము నాశనమైన తర్వాత ప్రపంచానికి అల్లాహ్ తఆలా వైపు దృష్టి కలుగును. హక్కులను చెల్లించుటకు శ్రద్ధ ఏర్పడును. అప్పుడు ప్రజలు జమాఅత్ వైపే చూచెదరు. అప్పుడు అహ్మదీయులు మాత్రమే ప్రపంచమునకు సరియైన మార్గదర్శనము చేయగలరు. కాని అంతకు ముందు మనము అతి వినమ్రతతో ఇట్లు దుఆ చేయవలెను. జ్యోతి, శాంతి వైపు మార్గములు మూసుకుపోయేంతటి వినాశనము ప్రపంచములో సంభవించకూడదు, అంతకుముందే ప్రజల దృష్టి ఇటు కలుగవలెను. దుఆలతో పాటు మనము మన ఆదర్శములను కూడ చూపించవలసిన అవసరమున్నది. ఒకరు మరొకరి హక్కులను చెల్లించినప్పుడు మీరు కరుణించబడుతారని ప్రపంచానికి చెప్పవలసిన అవసరమున్నది. లేనిచో ఏకైక దేవుడైన అల్లాహ్ తఆలా కరుణను పొందనిదే ప్రపంచములో శాంతి స్థాపనకు చేస్తున్న మన ప్రయత్నములు సఫలము కాలేవు, మరణించిన తర్వాత శుభాంతము కూడ జరగదు. అల్లాహ్ తఆలా కృపానుసారము ఈ రోజులలో జమాఅత్ సభ్యులలో ప్రార్థన వైపు దృష్టి కలిగినట్లే ప్రజా సేవా కార్యక్రమాలు నవయువకులు, ఆరోగ్యవంతులైన అన్సార్, లజ్న కూడ చేపడతున్నారు. ఈ విషయములో మంచి నివేదికలు అందుతున్నాయి. ఈ ప్రజా సేవాకార్యక్రమాలు దారితప్పిపోయిన కొందరు ప్రాపంచికులకు సన్మార్గము చూపుటకు కూడ కారణమగుచున్నవి.

కొద్ది రోజుల క్రితం కెనడా నుండి ఒక నివేదిక అందినది. ఒక మహిళ అన్ని విధాలా నిరాశకు గురై ఖుద్దామ్ హెల్ప్ లైన్ నంబరుకు ఫోన్ చేసింది. నా కుమారుడు అనారోగ్యముతో వున్నాడు, మందులు లభించే అన్ని మార్గములు మూసుకుపోయాయి, ప్రతి చోట నిరాకరించారు. ఆమె ఇట్లనెను. ఉదయం కానిదే లభించవని అందరు చెప్పారు. కాని ఇతని పరిస్థితి చాలా గంభీరంగా వుంది. ఆమె ఇట్లనెను. దేవుడున్నాడని ప్రజలు అంటారు. కాని నేను దేవుణ్ణి నమ్మను. సరే నేడు పరీక్షిద్దాము. ఇంకా ఆమె ఇట్లనెను. నేను ఎంతో దు:ఖముతో ఇట్లన్నాను. ఓ దేవుడా! నువ్వు వున్నచో ఎంతో కిష్ల పరిస్థితిలో వున్న నా కుమారుని కొరకు మందులు ఏర్పాటు చేయుము. వెంటనే నాకు ఖుద్దామ్ హెల్ప్ లైన్ నంబర్ ఆలోచన కలిగెను. ఫోన్ చేయగా ఒక వ్యక్తి ఫోన్ లేపెను. అతనికి నా అవసరాలు చెప్పగా సరే కృషి చేస్తానని అతను చెప్పెను. కొంచెం సమయము గడిచిన తర్వాత ఇప్పుడు రాత్రి రెండు గంటలవుతుంది. లభించుట కష్టమే, ఇప్పుడు మీ కుమారుని పరిస్థితి ఎలా వున్నది? అని అతను ఫోన్ చేసెను. నేను పరిస్థితి మొత్తం వివరించగా సరే నేను స్వయంగా వెళ్లి కృషి చేస్తాను. ఫలానా ఒక చోట బహుశ తెరిచి వుండవచ్చును. అక్కడికి వెళ్తాను. ఒక వేల తెరిచి వున్నచో మందులు తీసుకొస్తాను. అతడు రాత్రి లేచి పోయెను. ఆమె ఇట్లనెను. నేను అతనిని లేపినప్పుడు అతడు నిద్రలో వుండెను. అయినను అతడు 50 కిలో మీటర్లు ప్రయాణించి మందులు తీసుకొచ్చి నాకిచ్చెను. ఈ విషయము వలన దేవుడున్నాడని నాకు నమ్మకము కలిగెను. ఈ నమ్మకము అహ్మది యువకుని వలన కలిగెను. నేను ఇందుకు కృతజ్ఞురాలిని. కావున ఈ రోజులలో మనము ప్రజా సేవా కార్యక్రమాలు చేపట్టి దాసులను దేవుని దగ్గరకు చేర్చవచ్చును. ఇందుకు మనలోని ప్రతి ఒక్కరు కృషి చేయవలెను. వినాశనము వస్తుందా రాదా అని చూస్తు వుండకూడదు. ఒకరు మరొకరి బాధలను గుర్తించు అవకాశము మనకు రమజాన్‌లో కలిగినది. దీనిని కూడ కొనసాగించవలెను. సదా ఇతరుల బాధలను గమనించవలెను. ఇతరుల బాధలను గుర్తించుటకు తగిన శ్రద్ధ కలిగించుట రమజాన్ నిజమైన ఉద్దేశములలోని ఒక ఉద్దేశము.

ఈ మహమ్మారి వలన ప్రపంచములో ఏర్పడిన ఒక ప్రత్యేక పరిస్థితి రమజాన్ వాతావరణము సదా మనకు మన బాధ్యతల వైపు దృష్టి కలిగించే విధంగా వుండవలెను. రమజాన్ రేపు లేదా ఎల్లుండి వెళ్లిపోవును, ముగిసిపోవును. కాని దీని పుణ్యములను ఎల్లప్పుడు తమలో కొనసాగించుకోవలెను. మనలో కల్పించుకొన్న పవిత్ర మార్పులను ఎల్లప్పుడు కొనసాగించవలెను. లాక్ డౌన్‌లో సడలింపులు ఏర్పడిన తర్వాత మనము వ్యక్తిగతంగా, మానవజాతి కొరకు తమ కర్తవ్యములను విస్మరించకూడదు. తాము అల్లాహ్ తఆలా హక్కులను దాసుల హక్కులను చెల్లిస్తు ఇతరులకు ఇటు వైపు శ్రద్ధ కలిగేటట్లు సూచించవలెను. తమ పవిత్ర ఆదర్శములతో అల్లాహ్ తఆలా, అతని ప్రాణుల హక్కులు చెల్లించుటకు కృషి చేయండి. మనము ఈ కాలములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించాము. అల్లాహ్ తఆలా అతని ప్రవక్త బోధన ప్రకారము మన స్థాయి, ప్రమాణము గురించి సూచించుటకు ప్రయత్నించకుండా వారి ఏ సమావేశము జరగకపోయేది.

నిజమైన విశ్వాసము, నమ్మకము మనకు కలుగుటకు మనము సదా వారి ఉపదేశములను స్మరించుకొంటూ వుండవలెను. ఇతరుల లోపాలను

R. Subbarao
MARKETING HEAD
GENESIS AQUA NATURELS
89855 87875, 99494 12352
genesisaquanaturels@gmail.com
#C Block, Flat No. 414,
Madhinagauda,
Hyderabad,
Telangana - 500 050.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad

దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

చూచే బదులు తమ స్థితిగతులపై దృష్టి సారించవలెను. దీని గురించి ఇప్పుడు నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొన్ని పంక్తులను మీ ముందు ప్రవేశపెట్టెదను. వాటిని మనము గమనించవలసిన అవసరమున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం మనందరిని ఏ స్థానము, ప్రమాణములో చూడదలచిరో ఒక చోట ఆ ప్రమాణమును తెలుపుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

ప్రతి వ్యక్తి తహజ్జుద్‌లో లేచుటకు ప్రయత్నించవలెను. ఐదు పూటల నమాజులను కూడ అతి విధేయతతో సలుపవలెను. అల్లాహ్ తఆలా అసంతృప్తికి కారణమగు విషయములన్నిటి నుండి దూరముండవలెను. పాపములను, అల్లాహ్ తఆలా అసంతృప్తికి కారణమగు విషయముల న్నిటిని విడిచి ఒక నిజమైన మార్పు కలిగించుకొని ముందుకు సాగుతు, నిష్ఠాపరతను అలవర్చుకొనుటయే నిజమైన పశ్చత్తాపము (తౌబహ్). దీని వలన కూడ దేవుని దయ కలుగును. మానవ అలవాట్లను మృదువుగా మార్చుకోండి. కోపముండకూడదు. దాని బదులు వినమ్రత, నిరాడంబరత ఏర్పడవలెను. ప్రవర్తనలను చక్కదిద్దుకొనడంతో పాటు తమ శక్తిమేర దాన ధర్మములు చేయుటను కూడ అలవర్చుకోండి.

وَيُطْعِمُونَ الطَّعَامَ عَلَىٰ حُبِّهِ مِسْكِينًا وَيَتِيمًا وَأَسِيرًا ۝٩

అనగా అతని (అల్లాహ్) ప్రేమ కొరకు బీద వారికి, అనాథలకు, బందీలకు భోజనము చేయింతురు. ఇట్లందురు. అల్లాహ్ ప్రత్యేక ప్రీతి కొరకే మేమిస్తాము. అతి భయంకరమైన రోజు గురించి మేము భయపడతాము. సారాంశమేమనగా దుఆతో పాటు పశ్చత్తాపమును అలవర్చుకోండి. దానములిస్తుండుము. తద్వారా అల్లాహ్ తఆలా తన శుభములతో మీ పట్ల వ్యవహరించుగాక!

మరల జమాఅత్‌ను ఉపదేశిస్తు వారిట్లనిరి.

మరల వారు జమాఅత్ సభ్యులనుద్దేశించి ఈ విధముగా సూచించారు:

అల్లాహ్ తాలా సత్యవంతులైన తన దాసులను కాకుండా మరెవరిని గూర్చి చింతించదు. పరస్పరం ప్రేమాభిమానాలను ఏర్పర్చుకోండి, కౄరత్వంను, భేదాభిప్రాయాలను వదిలి వేయండి. అన్ని రకాల హేళనలు, చులకన భావనలనుండి పూర్తిగా దూరముండండి. ఎందుకనగా హేళనలు మానవుని మనస్సును సత్యాన్ని నుండి దూరం చేస్తూ ఎక్కడికో చేరవేస్తుంటాయి. పరస్పరం ఒకరు మరొకరిని గౌరవించుకోండి. ప్రతి ఒక్కరు తమ సౌకర్యముపై తన సోదరుని సౌకర్యానికి ప్రాధాన్యతనివ్వండి. అల్లాహ్ తాలాతో ఒక స్వచ్ఛమైన సంధిని కుదుర్చుకొనుము. ఆపై అతని పట్ల విధేయతను ప్రదర్శించుము. భూమండలం అల్లాహ్ తాలా క్రోదానికి గురవుచున్నది. పూర్తిస్థాయిలో తమ పాపముల నుండి ప్రాయశ్చిత్తము చేసుకుంటూ అల్లాహ్ సన్నిధిలో మోకరిల్లిన వారే అట్టి క్రోదము నుండి కాపాడబడుదురు. ఒకవేళ నీవు అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నిన్ను నీవు మలుచుకున్నచో, అతని ధార్మిక వ్యాప్తికి సహకరించుటకు ప్రయత్నించినచో అల్లాహ్ తాలా మీకు కలుగే ఇతర ఆటంకములన్నింటిని దూరం చేయును, ఫలితముగా మీరు సఫలీకృతులగుదురని మీరు తప్పక గుర్తుంచుకోగలరు. ఒక రైతు శ్రేష్ఠమైన మొక్కల కోసం నాసిరకమైన మొక్కలను పంటలో నుండి వేరుచేయడాన్ని మరియు తన పంటను మెరుగు పర్చుకోవడం కోసం నాణ్యమైన మొక్కలతో సుందరీకరించుకోవడం, వాటిని రక్షించుకోవడంను మీరు గమనించడం లేదా?. అతడు ప్రతి నష్ట నివారణ చర్యలను తీసుకోని కాపాడుకుంటాడు. అయినా కూడ ఆ మొక్కలు, ఆ చెట్లు ఫలములను ఇవ్వకుండా, వాడిపోయి ఎండిపోయినచో ఆ మొక్కలను జంతువులు వచ్చి మేసినచో లేదా ఆ చెట్లను ఎవరైన నరికి వేసి కుంపటిలో వేసినచో ఆ రైతు బాధపడునా?. కావున మీరు కూడ గుర్తుంచు కోవలసిన విషయమేమనగా, ఒకవేళ మీరు దేవుని దృష్టిలో సత్యవంతులుగా నిలిచినచో ఎవరి వ్యతిరేకత కూడ మీకు ఎలాంటి నష్టమును కల్గించదు. కాని మీరు మీ స్థితిగతులను చక్క దిద్దుకోకుండా, అల్లాహ్ తాలా ఆదేశాలను అనుసరిస్తూ, అతనితో ఒక సత్య ఒప్పందమును కుదుర్చుకోనిచో అల్లాహ్ తాలా కూడ మీ పట్ల ఎలాంటి ఆసక్తిని కనబర్చదు.

మరల ఇట్లనిరి: " దేవుని ప్రియమైన వారిలో మీరు పరిగణించబడాలి. ప్రతి ఒక్కరు పరస్పర తగాదాలను, ఉద్రేకములను, శత్రుత్వములను అంతం చేసుకొని చిన్న చిన్న విషయాలను గూర్చి పట్టించుకోకుండా ఒక గొప్ప కార్యసిద్ధికై కృషి చేయు సమయం ఆసన్నమైనది. ప్రజలు మిమ్ములను వ్యతిరేకించెదరు. మరల ఇట్లనిరి. ఎవరి వ్యతిరేకతలను పట్టించుకోకూడదు. ఏ మాత్రం కఠినముగా, దురుసుగా వ్యవహరించకూడదనే నా మాటను మీరు ఒక వీలునామాగా భావించండి. వ్యతిరేకించెదరు. అయినా కూడ మీరు వారితో దురుసుగా, కఠినముగా వ్యవహరించకూడదు. పైగా సున్నితభావంతో, నెమ్మదిగా, గుణవంతముగా వారికి నచ్చజెప్పుము. మన గుణగణాల స్థితిగతుల సంస్కరణ మరియు దేవుని దాసుల హక్కులను చెల్లించు విషయంను గూర్చి తెల్పుచూ ఒక సందర్భములో ఈ విధముగా తెల్పినారు:

ఒక హదీస్‌లో ఈ విధముగా ప్రస్తావించబడింది. ప్రళయ దినమున అల్లాహ్ తాలా కొందరు దాసులతో మీరు చాలా గొప్ప మహాత్ములు, మిమ్ములను చూసి నేను చాలా సంతోషిస్తున్నాను అని తెలుపును. అందుకు కారణముగా, నేను చాలా ఆకలిగా ఉన్నప్పుడు మీరు నాకు భోజనం పెట్టారు, నేను నగ్నముగా ఉన్నప్పుడు మీరు నాకు తొడుక్కొవడానికి బట్టలిచ్చారు, నేను చాలా దాహంగా ఉన్నప్పుడు మీరు నాకు త్రాగుటకు నీళ్ళు ఇచ్చారు, నేను అనారోగ్యముతో ఉండగా మీరు నన్ను పరామర్శించుటకు వచ్చారు అని మరల తెలుపగా, వారు ఆశ్చర్యముతో ఓ అల్లాహ్! నీవు ఇలాంటి మానవ అవసరాలకు అతీతుడవు. మేము నీకు సహాయం చేయడానికి నీవు ఇలాంటి పరిస్థితులలో ఎప్పుడున్నావు? అని దాసులు ప్రశ్నించెదరు. అందుకు అల్లాహ్ తాలా నా ఫలాన ఫలాన దాసులు ఈ స్థితిలో ఉండగా మీరు వారితో ఇలా వ్యవహరించారు, వారి పట్ల శ్రద్ధ చూపారు. కావున ఒక విధముగా మీరు నాతో వ్యవహరించినట్లేగా అని సమాధానమిచ్చును. ఆ తరువాత మరొక బృందం అల్లాహ్ తాలా ముందుకు వచ్చును. అప్పుడు అల్లాహ్ తాలా వారితో మీరు నాతో చాలా చెడుగా వ్యవహరించారు. నేను ఆకలితో ఉండగా మీరు నాకు భోజనం పెట్టలేదు. దాహంతో ఉండగా మీరు నాకు త్రాగుటకు నీళ్ళు ఇవ్వలేదు. నేను నగ్నముగా ఉండగా నాకు బట్టలు ఇవ్వలేదు. నేను అనారోగ్యముతో బాధ పడుతుండగా నన్ను పరామర్శించలేదు అని అనగా, వారు కూడ ఓ అల్లాహ్ ! నీవు ఇలాంటి మానవ అవసరాలకు అతీతుడవు. మేము నీకు సహాయాన్ని అందించుటకు నీవు అలాంటి పరిస్థితులలో ఎప్పుడు ఉన్నావు? అని ప్రశ్నించెదరు. అప్పుడు అల్లాహ్‌తాలా వారితో నా ఫలాన ఫలాన దాసులు ఈ స్థితిలో ఉన్నారు. కాని మీరు వారి పట్ల ఎలాంటి సానుభూతిని, ఆసక్తిని చూపలేదు. అలా వారి పట్ల శ్రద్ధ చూపినచో నాతో

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హొటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.

| ఇమామ్ వాఖ్యములు | మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 2016) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

చూపినట్లే అగును కదా! అని సమాధానమునిచ్చును. మరల ఇట్లనిరి: మొత్తానికి మానవ సేవచేయుటకు, వారి పట్ల సానుభూతి చూపుటకు ముసల్మానులా, హిందువులా, క్రైస్తవులా లేక మరెవరైనా అని చూడాలనే నిబంధన ఎక్కడ లేదు. మరల ఇట్లనిరి: మొత్తానికి మానవ సేవచేయడం, వారితో ప్రేమగా వ్యవహరించడం చాలా గొప్ప ఆరాధనతో సమానం. పైగా అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఇదొక అత్యున్నతమైన మార్గం. కాని ఈ మార్గంలోనే చాలా అశ్రద్ధను కనబర్చుదంను నేను చూస్తున్నాను. ఇతరులను చులకనగా చూస్తుంటారు. వారిని అపహాస్యానికి గురి చేస్తూంటారు. వారి మంచి చెడులు చూస్తూ వారు ఏదేని సమస్యలో గాని చిక్కులలో గాని ఉన్నచో వారికి సహకరించుటకు బదులు ఆ నిర్భాగ్యులపట్ల అశ్రద్ధగా వ్యవహరించడం, వారిని చులకన చేసి చూడడం జరుగుతుంది. కావున ఎక్కడ వారు కూడ ఈ స్థితికి దిగజారిపోతారో అనే భయం పట్టుకుంటుంది. ఎవరినైతే అల్లాహ్ తాలా అనుగ్రహించాడో వారు కృతజ్ఞత చూపుకోవలసిన విధానమేమనగా, అతని ప్రాణుల పట్ల ఉపకార దృక్పథంతో, మర్యాదగా వ్యవహరించవలెను. దేవుడు అనుగ్రహించిన అనుగ్రహంపై గర్వమును ప్రదర్శించకూడదు. మూర్ఖుల వలే పేదవారిని త్రొక్కి పడవేయ కూడదు.

మరల ఈ విషయాన్నే వివరణాత్మకముగా తెల్పుచూ ఇలా తెల్పినారు:

వాస్తవమేమనగా, అన్ని కంటే కష్టమైనది, సున్నితమైనది దేవుని దాసుల హక్కులను చెల్లించుటయే. ఎందుకనగా ఎల్లప్పుడు వారి వ్యవహారం ఎదురవుతూనే ఉంటుంది. అనుక్షణం ఈ పరీక్ష ఎదురుపడుతూనే ఉంటుంది. కావున ఈ విషయంలో చాలా జాగ్రతగా అడుగులు వేయవలసిన అవసరం ఉన్నది. నా అభిమతం ఏమనగా, శత్రువుతో కూడ హద్దులు మీరి కఠినముగా వ్యవహరించ కూడదు. కొందరు సాధ్యమైనంత వరకు తమ శత్రువులను నాశనం చేయుటకు లేదా నామరూపాలు లేకుండా చేయుటకు ప్రయత్నిస్తుంటారు. ఆపై వారు ఈ ఆలోచనలో మునిగి ధర్మం అధర్మం అనే విషయాలనే పట్టించుకోరు. వారికి తలవంపులు తీసుకరావడం కోసం అసత్య ఆరోపణలు చేస్తుంటారు. మోసం చేస్తుంటారు. వారిని గూర్చి చెడుగా మాట్లాడుకుంటారు. వారికి వ్యతిరేకముగా ఇతరులను రెచ్చగొడుతుంటారు. కావున ఒక సాధారణ శత్రుత్వం ఎన్ని తప్పులను, ఎన్ని పాపాలను చేయిస్తుందో ఇప్పుడు చెప్పండి. ఆ తరువాత ఈ చెడులు ఇతర చెడులకు దారి తీసినచో పరిస్థితి ఏ స్థాయికి దిగజారునో ఒక్కసారి ఆలోచించండి. నేను మీకు సత్యాన్ని తెల్పుచున్నాను. ఇలాంటి పరిస్థితులనే నేడు మేము చూస్తున్నాము. పైగా ప్రపంచ పరిస్థితులు కూడ ఈ విధముగానే ఉన్నాయి. వ్యక్తిగతంగా, సమాజ పరంగా, జాతి పరంగా, ప్రభుత్వ పరంగా కూడ పరిస్థితులు ఈ విధముగానే ఉన్నాయి. మరల ఇట్లనిరి: మరల నేను మీకు వాస్తవాన్ని తెల్పుచున్నాను. ఎవరిని కూడ మీరు తమ వ్యక్తిగత శత్రువుగా భావించకుము. ఇలాంటి అసూయభరితమైన ఆలోచనలను పూర్తిగా వదిలివేయుము. ఒకవేళ మీరు దేవుని వారలైనచో, దేవుడు మీకు సహకరిస్తున్నచో అతడు శత్రువులను కూడ మీ సేవకులుగా మలుచును. కాని ఒకవేళ మీరు దేవునితో అనుబంధాలను తెంచుకున్నచో, అతనితో ఎలాంటి అనుబంధముచ మిత్రుత్వము లేనిచో, అతని ఆకాంక్షకు భిన్నముగా మీ నడవడిక ఉన్నచో అందరి కంటే పెద్ద శత్రువు మీకు దేవుడే అగును. మానవ శత్రుత్వం నుండి తోటి మానవుడు కాపాడు కొనును. కాని దేవుడు అతి పెద్ద శత్రువైనచో మానవులందరు అతనికి మిత్రులైనను వారు ఎలాంటి సహాయాన్ని చేయలేరు. అందుకే మీరు ప్రవక్తల విధానాన్ని అనుసరించుము. వ్యక్తిగత శత్రుత్వాలు ఉండకూడదనే దేవుడు భావిస్తున్నాడు. మరల బాగా గుర్తుంచుకొనుము. మానవుడు వ్యక్తి గతంగా ఎవరికి శత్రువు కాని వేళలోనే అతడు అనుగ్రహాన్ని భాగ్యాన్ని పొందుతాడు. కాని అల్లాహ్ మరియు అతని ప్రవక్త గౌరవ విషయంలో వేరుగా ఉండును. అనగా ఏ వ్యక్తి అయితే దేవుడిని, అతని ప్రవక్తను గౌరవించకుండ వారికి శత్రువుగా వ్యవహరించునో వారినే మీరు తమ శత్రువుగా భావించుము. కాని ఆ శత్రుత్వాన్ని అర్థం చేసుకోవడానికి కూడ ఒక మార్గ దర్శనం చేయడం జరిగింది. మరల ఇలా తెల్పిరి: వారిని కూడ శత్రువులుగా భావించడమనగా, మీరు వారిపై నిందారోపణలు చేయడం, అనవసరముగా మీరు వారిని బాధించుటకు పన్నాగాలు చేయడం వంటివి కాదు. కేవలం వారి నుండి దూరముగా ఉండుము. వారి వ్యవహారమును దేవుని అప్పగించుము. సాధ్యమైనచో వారి మార్పు కొరకు దుఆలు చేయుము. అంతేగాని నీవైపు నుండి ఎలాంటి క్రొత్త సమస్యలను సృష్టించకుము.

మరల ఉన్నత లక్షణాల ప్రామాణికమును గూర్చి తెల్పుచు ఇలా పేర్కొన్నారు:

"ఉన్నత లక్షణాలు ఎంత గొప్పగా ఉండాలనగా, ఎవరికైన మంచిని గూర్చి తెలియజేయునప్పుడు, చెడును గూర్చి హెచ్చరిస్తున్నప్పుడు ఆ సమయ సందర్భము వారికి చెడుగా అనిపించకూడదు. ఎవరిని కూడ చులుకనగా చేసి చూడకుము. మనస్సును బాధించకూడదు. జమాఅత్ సభ్యులలో పరస్పరం తగాదలు, అల్లరులు ఉండకూడదు. తమ ధార్మిక సోదరులను కూడ చులుకన భావంతో చూడకుము. సిరి సంపదలు, కుటుంబ గౌరవ మర్యాదల వలన ఇతరులను తక్కువగా భావించి వారి పట్ల దురుసుగా వ్యవహరించకుము. నిష్టాపరులే దేవుని సన్నిధిలో అత్యంత గౌరవనీయులు. కావున మరల ఇలా తెల్పిరి: ఇన్న అక్రమకుం ఇందల్లాహి అత్ఖాకుం. ఇతరులతో కూడ ఎంతో ఉత్తమముగా వ్యవహరించవలెను. అంతేగాని చెడు వ్యవహారము చేయకూడదు. అది మంచిది కాదు. మన జమాఅత్ విషయంలో ప్రజలు కేవలం వాదోపవాదాలు చేయడం కోసం అవకాశం కోసం ఎదురు చూస్తుంటారు. ప్రజల కొరకు ఒక మహామ్మారి ఉన్నచో మన జమాఅత్ సభ్యుల కొరకు రెండు రకాల మహామ్మారీలు గలవు. ఒకవేళ మన జమాఅత్ సభ్యులలో ఎవరైన చెడుకు పాల్పడినచో అతని ఒక్కడి వలన జమాఅత్ మొత్తానికి చెడ్డ పేరు వచ్చును. కావున విజ్ఞతను, మృదుత్వంను, క్షమాగుణ లక్షణాలను పెంపొందించుకొనుము. మూర్ఖుల కంటే మూర్ఖులకు కూడ ఎంతో ఓర్పు, శాంత స్వభావంతో సమాధానంను ఇవ్వుము. దూషణలకు దూషణలు సమాధానము కాదు. మరల ఇట్లనిరి: ఇలాంటి పరీక్ష కాలంలో తమ మనోభావాలను చంపుకొని ధార్మికతను అలవర్చుకోవడం ఎంతో ఉత్తమం. మీరు ఉపదేశమును, గుణపాఠంను అర్థం చేసుకోవాలనే ఉద్దేశంతోనే నేను ఈ విషయాలను మీకు తెల్పుచున్నాను. ప్రపంచం ఒక రోజు అంతమగును. చివరికి అందరు ఒక రోజు మరణించ వలసినదే. ధార్మిక ఆదేశాలను పాటించుటలోనే ఆనందము గలదు. ధార్మికతయే మన లక్ష్యము కావలెను.

మరల మరొక చోట జమాఅత్ సభ్యులను ఉద్దేశిస్తూ ఈ విధముగా తెల్పినారు:

మన జమాఅత్ సభ్యులు కేవలం మాటలకే పరిమితం కాకూడదు.

| ఇమామ్ వాఖ్యములు | "ముస్లిములు పవిత్ర ఖుర్ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379) |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

| ఇమామ్ వాఖ్యములు | "ఇస్లాం నిజమైన విజ్ఞానమును ప్రసాదించును. తద్వారా మానవుని నేర జీవితము మృతి చెందును" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 344) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

బైఅత్ యొక్క లక్ష్యమును మనస్ఫూర్తిగా నెరవేర్చుటకు ప్రయత్నించవలెను. మన జమాఅత్ సభ్యులు కేవలం మాటలకు మాత్రమే పరిమితం కాకుండా బైఅత్ యొక్క ఉద్దేశమును పూర్తి చేయుటకు ప్రయత్నించవలెను. తమలో ఒక మార్పును ఏర్పర్చుకోవలెను. కేవలం సాంప్రదాయ విధానాలు తెలిసినంత మాత్రమున మీరు దేవుని ప్రీతిని పొందలేరు. వాటి వలన అల్లాహ్ తాలా ఆనందించడు. ఒకవేళ మీలో మార్పు లేనిచో మీలో మరియు మీ వ్యతిరేకులలో ఎలాంటి భేదము ఉండదు. ఒకవేళ మీలో మోసం, అలసత్వం, నిర్లక్ష్యం వంటి ఉన్నచో మీరు ఇతరుల కంటే ముందే నాశనమైపోతారు. ప్రతి ఒక్కరు తమ బాధ్యతలను నెరవేర్చుకోవాలి. తమ తమ వాగ్దానాలను పూర్తి చేయుటకు ప్రయత్నించాలి. జీవితంపై ఎలాంటి భరోస లేదు. సమయానికంటే ముందే సత్కార్యములు చేసినవారు పవిత్రలవుతారనే విశ్వాసం గలదు. మీ మనస్సును మార్చుకోవడం కోసం ప్రయత్నం చేయండి. నమాజ్‌లలో దుఆలు చేయండి. ధాన ధర్మాలతో పాటు ఇతర మార్గాల ద్వారా కూడ వల్లజీనా జాహదు ఫీనాలో పరిగణింప బడునట్లుగా మలుచుకొనుము. ఒక రోగి వైద్యుడి వద్దకు వెళ్ళి, రక్త నమూనాల ద్వారా పరీక్షలు చేయించుకొని, మందులు వాడుతూ స్వస్థత పొందుటకు అన్ని రకాల విధానాలను అనుసరించునట్లుగా మీ ఆధ్యాత్మిక రోగంను దూరం చేసుకొనుటకు కూడ అన్ని రకాలుగా ప్రయత్నాలు చేయండి. కేవలం మాటలతో కాకుండా కృషితో ప్రయత్నించండి. అల్లాహ్ తాలా సూచించిన మేరకు అన్ని విధానాలను అనుసరించండి. ధాన ధర్మాలు చేయండి, అడువులకు వెళ్ళి దుఆలు చేయండి. మరల ఇట్లనెను. అల్లాహ్ తాలా మంచి కోసం కారణాలను అన్వేషించువారిని ఇష్టపడుతాడు. మానవుడు ప్రీతి పొందుటకు అన్ని రకాల మార్గాలను అనుసరించినప్పుడే ఏదో ఒక మార్గము ఫలితమునిస్తుంది. అనగా అనుకున్న స్థితికి చేరుకుంటారు. కావున ఈ రోజులలో ప్రత్యేకముగా పాకిస్తాన్ మరియు ఇతర కొన్ని ముస్లిం దేశాలలో అహ్మదీయులకు వ్యతిరేకముగా ఒక ఉపద్రవాన్ని సృష్టిస్తున్నారు. మనం అల్లాహ్ తాలా అనుగ్రహంను దయను ఆకర్షించుటకు అన్ని రకాలుగా ప్రయత్నించాలి. శత్రువు తన శత్రుత్వంలో అధికమైనప్పుడు మనం అల్లాహ్ తాలా దయానుగ్రహాలను పొందుటకు గతంలో కన్న ఎక్కువగా ప్రయత్నించాలి.

అదే విధముగా ఈ కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థానము, గౌరవమును మరియు వారి ఆదర్శవంతమైన జీవిత వాస్తవికతను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో స్పష్టముగా మనకు తెలియజేశారు. ఉన్నత లక్షణాలు, అల్లాహ్ హక్కులు, అతని దాసుల హక్కులను చెల్లించడం వంటివి వారి ఆదర్శవంతమైన జీవితంను ఆధారము చేసుకొని నడుచుకున్నప్పుడే మనలో జనించును. ఆపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి నడవడికను వీడకూడదని మనకు పదే పదే వారు (అ) తెల్పినారు. ఈ విషయాన్ని గూర్చి తెల్పుచూ ఒక సందర్భములో ఈ విధముగా వివరించారు:

" నేను ఈ విషయాన్ని కూడ మీకు తెలియజేయాలని భావిస్తున్నాను. అనేక మంది తాము కల్పించుకున్న జపాలు, ద్యానాల ద్వారనే పరిపూర్ణతలను, లేదా దేవుని సాన్నిహిత్యాన్ని పొందాలని ప్రయత్నిస్తుంటారు. అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు స్వయముగా జపించు విధానాలను ఏర్పర్చుకుంటారు. కాని నేను మీకు తెలియజేయునదేమనగా, మీమ్ము ఆదేశించునదేమనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుసరించని విధానము వ్యర్థమైనదే. అనుగ్రహపు భాగ్యమును పొందునట్టి మార్గపు స్వచ్ఛమైన అనుభవం ప్రవక్తుత్వ విశిష్టతలే పరిపూర్ణతకు చేరుకున్నటు వంటి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు కాకుండా మరెవరికి తెలియును?. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఎంచుకున్నటు వంటి మార్గమును మించిన సరైన మరియు సమీప మార్గము మరొకటి ఉండునా?. ఆ మార్గమును వీడి మరో మార్గమును కనుగొనడం అనగా అది బాహ్యాముగా ఎంతటి సులువైన సంతోషకరమైన మార్గమే అయినను నా దృష్టిలో అది వినాశకర మార్గమే అనబడును. దేవుడు నాపై విషయాన్నే బహిర్గతం చేశాడు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి మనలను దూరం చేయువారి స్థితి కూడ ఇలాంటి స్థితియే అని అర్థమవుతుంది. సాధులు, సన్యాసులు, బూటకపు పండితుల తప్పుడు విశ్లేషణలతో ఇస్లాం బోధనలనే మార్చివేశారు. అయినా కూడ తమను తాము స్వచ్ఛమైన ముస్లింలు భావిస్తుంటారు. ఆపై మనలను ఇస్లాం నుండి వెలివేస్తున్నట్లు ప్రకటణలు చేస్తుంటారు. మరల ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్థాయిని గూర్చి సవివరముగా తెల్పుచూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు ఇలా పేర్కొన్నారు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను మనస్ఫూర్తిగా అనుసరించినచో అల్లాహ్ తాలా లభించును. కాని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి విధానమును వీడి ఎవరైన తమ జీవితమంతయు స్వీయముగా ప్రయత్నించినను వారికి వారి జీవిత పరమార్థం లభించదు. ఈ క్రమంలోనే హజ్రత్ సఅది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుసరణ ఆవశ్యకతను తెల్పుచూ ఒక పద్యంను ఈ విధముగా పలికినారు: ఆ ఫార్సి పద్యము ఇలా గలదు.

బజిహద్ వ వరూ కోషే సిద్క్ వ సఫా – వ లేకిన్ మేఫజాయే బర్ ముస్తఫా

ధార్మికత, దార్శనికత మరియు సత్యము, స్వచ్ఛతను పొందుటకు నీవు తప్పకుండా ప్రయత్నించుము. కాని ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం చూపిన మార్గపు హద్దులను మీరకుము. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి మార్గమును ఏమాత్రం వీడకుము. ప్రజలు రకరకాల జపాలను జపించడంను నేను చూస్తున్నాను. తలక్రిందులుగా వ్రేలాడుతుంటారు. భార్య పిల్లలను వీడి సన్యాసుల్లాగా తిరుగుతుంటారు. ఇవన్ని పనికిమాలిన పనులే. తలక్రిందులుగా వ్రేలాడడం నిరాధార విధానాలను అనుసరించడం, నిష్ప్రయోజన జపాలు చేయడం ప్రవక్త విధానం కాదు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అందుకోసమే ఆదర్శమూర్తి అని పిలువడం జరుగుతుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఈ ఆదర్శమును గూర్చి తెల్పుచూ లకుం ఫి రసూలుల్లాహి ఉస్వతున్ హస్నా అని పెర్కొనడం జరిగింది. అనగా మీ కోసం మీ ప్రవక్తలో ఒక ఆదర్శ ప్రాయము గలదు. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పినారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి అనుసరణను అనుసరించుము. ఒక్క అణువంత కూడ అటు ఇటు వెళ్ళుటకు ప్రయత్నించకుము. మరల ఇట్లనిరి:

మొత్తానికి అనుగ్రహించబడిన వారిలో ఉన్నటు వంటి విశిష్టతలు మరియు సన్మార్గంలో నడుచు వారిపై అనుగ్రహించు అనుగ్రహముల వైపు అల్లాహ్ తాలా సూచిస్తూ ఈ విధముగా తెల్పినాడు. వాటిని సాధించడం ప్రతి ఒక్కరి లక్ష్యము కావలెను. మన జమాఅత్ సభ్యులందరు ఇటువైపు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించవలెను. ఎందుకనగా అల్లాహ్ తాలాయే ఈ పరంపరను ఏర్పరుస్తూ, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసుల్లం ఏర్పాటు చేసినటు వంటి సమాజం వలే ఒక సమాజాన్ని ఏర్పాటు చేయాలని భావించినాడు. తద్వారా చివరి కాలంలో కూడ ఈ సమాజం పవిత్ర ఖుర్ఆన్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యతకు, గౌరవానికి సాక్ష్యముగా నిలువవలెను అని తలిచెను.

కావున మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ పరంపరలో చేరిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి స్వచ్ఛమైన శిష్యులుగా పరిగణింపబడాలి. అలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గాని స్వచ్ఛమైన సేవకుని బైఅత్‌లో చేరి ఆం హజ్రత్ సల్లల్లాహు గారి నిజమైన శిష్యులుగా పరిగణింప బడడంలోనే మన జీవిత పరమార్థం గలదు. కావున వారి ఆదర్శప్రాయమైన జీవన విధానాన్ని తమ శక్తి సామర్థ్యములన్నింటితో అనుసరించుటకు ప్రయత్నించవలెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమును, వారి ఆదేశాలకు అనుగుణముగా

నడుచుకుంటూ అనుగ్రహం పొందిన వారిలో చేరవలెను. ఆపై దైవాగ్రహానికి గురైన వారి మరియు మార్గభ్రష్టత్వంను అవలంభించిన వారి చెడు ప్రభావాల నుండి ఎల్లప్పుడు దూరంగా ఉండుటకు ప్రయత్నించవలెను. తమ తమ సమాజ్‌లలో ఒక ప్రత్యేక ఆసక్తిని ఏర్పర్చుకొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశాలకు అనుగుణముగా నడుచుకుంటూ తమ తమ జీవితాలను జీవించువారలము కావలెను. దైవ ఖైదీల కొరకు దుఆలు చేయండి. కొందరిపై చాలా కఠినమైన సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేయడం జరిగింది. వారి గురించి కూడ దుఆలు చేయగలరు.

కొన్ని రోజుల క్రితం ప్రవక్తను అవమానించారంటూ రమజాన్ బీబీ అను ఒక అహ్మదీ మహిళపై కేసు పెట్టి జైలుకు పంపించడం జరిగింది. వారి కుటుంబం సుమారు 2002లో బైఅత్ చేసింది. వారి భర్త నాకు ఈ విధముగా వ్రాసారు: మేము త్యాగాలు చేయడానికి భయపడము. జైలుకు వెళ్ళినందుకు బాధ పడడం లేదు. నా భార్యకు, నాకు ఉన్నటు వంటి బాధ ఏమిటనగా, ఏ ప్రవక్త గౌరవ మర్యాదల కొరకు మేము ప్రాణాలు అర్పించుటకు సిద్ధముగా ఉన్నామో ఆ ప్రవక్తనే అవమాన పరిచామని మాపై నిందమోపారు. ఈ విషయంలోనే మాకు చాలా బాధ వేస్తుంది. కావున వారి కొరకు మరియు ఇలాంటి కేసులలో మరణ శిక్ష విధించబడిన వారి కొరకు ప్రత్యేకముగా దుఆలు చేయగలరు. వారి కొరకు ఎల్లప్పుడు దుఆలు చేస్తూనే ఉండగలరు. అల్లాహ్ తాలా తన మహాత్మ్యం ద్వారా వారిని విడిపించుగాకా!. వారిని కనికరించుగాకా!. న్యాయస్థానాలకు మరియు ప్రభుత్వాలకు న్యాయబద్ధముగా వ్యవహరించు భాగ్యము అనుగ్రహించుగాకా!. అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి పేరును స్మరిస్తుంటారు. కావున వారిలో అల్లాహ్ పట్ల అతని ప్రవక్త ఒక స్వచ్ఛమైన భక్తి పారవశ్యంలు కలుగుగాకా!. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శవంతమైన జీవితంను అనుసరించువారు అగుదురు గాకా!. వీరే గాకుండా నేను మరికొన్ని దుఆల వైపు కూడ శ్రద్ధను కల్పించెదను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశమును మనలో ప్రతి ఒక్కరికి గుర్తించు శక్తి అల్లాహ్ తాలా ఇచ్చునుగాకా!. అల్లాహ్ తాలా మరియు అతని ప్రవక్త హజ్రత్ ఖాతముల్ అన్బియా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పట్ల గల అభిమానం అన్ని అభిమానాలపై ఆధిక్యతను చూపుగాకా!. స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను అనుసరించు భాగ్యము మనందరికి కల్పించుగాకా!. మన కుటుంబాలు ప్రేమాభిమానాలకు నిలయము కావలెను. తల్లి దండ్రులు గొడవల వలన ఇబ్బంది పడే పిల్లల బాధలను కూడ అల్లాహ్ తాలా దూరం చేయుగాకా!. జీవిత సమర్పితులందరి కొరకు దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారందిరికి నిస్వార్థముగా జమాఅత్‌కు సేవచేయు భాగ్యమును ప్రసాదించుగాకా!. జమాఅత్‌కు సేవ చేయు భాగ్యమును కల్పించుగాకా!. వారందరు తమ తమ అంకిత భావంను నెరవేర్చు వారు కావలెను. వాఖ్ఫీనే నౌ కొరకు కూడ దుఆలు చేయండి. అల్లాహ్ తాలా వారికి కూడ వారి మరియు వారి తల్లిదండ్రుల వాగ్దానాలను చెల్లించు భాగ్యమును కల్పించుగాకా!. అహ్మదీయ్య అమరులు వారి కుటుంబ సభ్యుల కోసం కూడ దుఆలు చేయగలరు. సమస్యలలో చిక్కుకున్న అహ్మదీయులందరి కొరకు దుఆలు చేయగలరు. పరస్పరం కూడ ఒకరు మరొకరి కోసం దుఆలు చేసుకోగలరు. తమ కోసం కూడ దుఆలు చేసుకోగలరు. ఒకరు మరొకరి కోసం చేసుకొను దుఆలు అల్లాహ్ తాలా ప్రీతిని పొందునట్లు చేయును. కావున ఇతరుల కొరకు కూడ దుఆలు చేయవలెను. యువతుల వివాహం కొరకు కూడ దుఆలు చేయగలరు. ప్రత్యేకించి ఎలాంటి కారణం లేకుండానే వివాహానికి ఆలస్యం అవుతున్నటు వంటి యువతుల కోసం దుఆలు చేయగలరు.

నేటి పరిస్థితులు మరియు ఈ పరిస్థితుల తరువాత ప్రపంచములో ఏర్పడునట్టి ఆర్థిక అసమానతల చెడు ప్రభావాల నుండి కాపాడబడుటకు కూడ ప్రతి అహ్మదీ దుఆలు చేసుకోవలెను. నేడు నెలకొన్న పరిస్థితుల వలన జమాఅత్ పనులు, కార్యకలాపాలలో ఎలాంటి ఆటంకం కలుగకూడదు. అల్లాహ్ తాలా స్వయముగా జమాఅత్ అభివృద్ధికి మార్గాలను సుమగం చేయుగాకా!. నేటి పరిస్థితులలో ఆర్థిక పరమైన త్యాగాలు చేయువారి కొరకు ప్రత్యేకముగా దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా వారి ధన మాన ప్రాణాలలో వృద్ధిని, శుభములను కల్గించు గాకా!. ఎం.టి.ఏ సేవకుల కొరకు కూడ దుఆలు చేయండి. స్వచ్ఛంధముగా సేవలందించువారు కూడ ఉన్నారు. ఎంతో కృషితో వారు తమ సేవలను అందిస్తున్నారు. ఇస్లాం సందేశాన్ని ప్రపంచంలో వ్యాపింప జేయుచున్నారు. ప్రపంచ ముస్లిం సమాజం కొరకు కూడ దుఆలు చేయండి. వారి పరస్పర తగాదాలు అంతమొందించుకొని, శాంతి, సామరస్యలతో జీవించడం నేర్చుకోవాలని దుఆలు చేయగలరు. వారిని ఇస్లాం వ్యతిరేక శక్తుల దుష్టత్వం నుండి అల్లాహ్ తాలాయే తన రక్షణలో చేర్చుకొను గాకా!. వారి పరస్పర భేదాభిప్రాయాలు సమసి పోయినప్పుడే ఇది సాధ్యమవుతుంది. మరికొన్ని దుఆలు కూడ ఉన్నాయి. ఇప్పుడు నేను వాటిని చదివి వినిపించెదను మీరు కూడ చదివి వినిపించగలరు.

అల్లాహుమ్మా ఇన్నా నజ్అలుక ఫి నుహూరిహిం వ నవూజ్ బిక మిన్ షురూరి హిం

ఓ అల్లాహ్! నిన్ను వారి ఎదురుగా నిలబెట్టుదుము. అనగా నీ భయాన్ని వారి హృదయాలలో కల్పించుము. మేము వారి దుష్టత్వముల నుండి నీ శరణు కోరుచున్నాము.

లా ఇలాహ ఇల్లల్లాహు అల్ అజీముల్ హలీం లా ఇలాహ్ ఇల్లల్లాహు రబ్బుల్ అర్షిల్ అజీం లా ఇలాహ ఇల్లల్లాహు రబ్బుస్సమావాతి వ రబ్బుల్ అర్జి వ రబ్బుల్ అర్షిల్ కరీం.

అల్లాహ్ తప్ప మరొ ఆరాధ్యుడు లేదు. అతడు గొప్ప వైభవంతుడు, గొప్ప మహాత్మ్యం గలవాడు. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేదు, అతడే సింహాసనపు అధికారి. అల్లాహ్ తప్ప మరో ఆరాధ్యుడు లేదు. అతడే భూమ్యాకాశములు మరియు కరుణప్రపూర్ణతో కూడిన సింహాసనపు అధికారి.

యా ముఖల్లిబుల్ ఖులూబ్ సబ్బిత్ ఖల్బి అలా దీనిక

ఓ హృదయాలను మళ్ళించువాడా! మా హృదయాలను నీ ధర్మముపై స్థిరపర్చుము.

అల్లాహుమ్మా ఇన్ని అస్అలుకల్ హుదా వత్తఖా వల్ ఆఫియతు వల్ ఘనా

ఓ అల్లాహ్! నేను నీ నుండి మార్గదర్శకంను, నిష్ఠాపరతను, క్షేమంను, అద్వితీయతను ఆశించుచున్నాను.

అల్లాహుమ్మా ఇన్ని అవూజు బిక మిన్ జవాలి నెఅమతిక వ తహుల్లి ఆఫియతిక వఫజాఅతి హిక్‌మతికా వజమీఉ సఖతిక

ఓ అల్లాహ్! నేను నీ అనుగ్రహం నా నుండి దూరం అవడం నుండి, నీ రక్షణ జరిగిపోవడం నుండి, అకస్మత్తుగా వచ్చునట్టి నీ శిక్ష నుండి, నీవు అయిష్టతను వ్యక్తపర్చు అని విషయాల నుండి నీ శరణు వేడుకొంటున్నాను.

రబ్బనా జలమ్‌నా అన్‌ఫుసనా వ ఇన్‌లం తఘ్‌ఫిర్లనా వతర్‌హమ్‌నా లనకూనన్న మినల్ ఖాసిరీన్. రబ్బనా జలమ్‌నా అన్‌ఫుసనా వ ఇన్ లం తఘ్‌ఫిర్లనా వతర్ హమ్‌నా లనకూనన్న మినల్ ఖాసిరీన్.

ఓ మా సంరక్షకుడా! మేము మా ప్రాణాలపై దౌర్జన్యం చేసుకున్నాము. ఒకవేళ నీవు మమ్ములను క్షమించనిచో, మమ్ములను కరుణించనిచో మేము తప్పకుండా నష్టపోవుదుము.

రబ్బనా లా తుజ్‌ఘ్ ఖులూబనా బఅద ఇజ్ హదైతన వహబ్‌లనా మిల్లదున్‌క రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్.

ఓ మా సంరక్షకుడా! మాకు మార్గదర్శకం చేసిన తరువాత మా హృదయాలను వంకర చేయకుము. మమ్ము నీ సన్నిధి నుండి కరిణించుము, నిశ్చయముగా నీవే అధికముగా అనుగ్రహించు వాడవు.

రబ్బనా ఆతిన ఫిద్దునియా హసనతన్ వఫిల్ ఆఖిరతి హసనతన్ వఖినా

అజాబన్నార్.

అనగా ఓ మా సంరక్షకుడా! మాకు ఈ ప్రపంచములో విజయమును ప్రసాదించుము, పరలోకములో కూడ విజయమును ప్రసాదించుము. మమ్ము నరకాగ్ని నుండి కాపాడుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక దుఆ గలదు.

ఓ మా సకల లోకాల సంరక్షకుడా! నేను నీ ఉపకారములకు కృతజ్ఞతలు చెల్లించలేను. నీవు చాలా కరుణామయుడవు, దయా మయుడవు. నీ అసంఖ్యాకమైన ఉపకారములు నాపై గలవు. నేను నాశనం కాకుండా ఉండుట కోసం నా పాపములను క్షమించుము. నాకు జీవితం లభించుట కొరకు నా హృదయంలో నీ స్వచ్ఛమైన ప్రేమాభిమానాలను కల్పించుము. నా లోపాలను కప్పి వుచ్చుము. నీ ప్రీతి పాత్రులను పొందునట్టి సత్కార్యములు నాతో చేయించుము. నీ క్రోదము నాపై పడకూడదని నేను నీ వైభవోపేతమైన కరుణతో నీ శరణు కోరుచున్నాను. కరుణించుము, కరుణించుము, కరుణించుము. ఇహపరలోకాల ఆపదల నుండి నన్ను కాపాడుము. ఎందుకనగా ప్రతి కరుణా అనుగ్రహం నీ ఆధీనంలోనే ఉన్నది. (ఆమీన్).

అల్లాహుమ్మా సల్లె అలా ముహమ్మదిన్ వ అలా ఆలే ముహమ్మదిన్ కమా సల్లెయిత అలా ఇబ్రాహీమ వ అలా ఆలే ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్మజీద్. అల్లాహుమ్మా బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలే ముహమ్మదిన్ కమా బరక్తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలే ఇబ్రాహీమ ఇన్నక హమీదు మ్మజీద్.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన ఈ రమజాన్ మాసపు చివరి జుమా ఇది. ఈ మాసంలో మనం చేసినటు వంటి సత్కార్యములను లేదా మనలో కల్గించుకున్నటు వంటి మార్పులను ఎల్లప్పుడు కొనసాగించు భాగ్యమును అల్లాహ్ తాలా మనకు అందించుగాకా! ఈ దుఆలన్ని మన పక్షంలో ఆమోదించబడును గాకా!.

పండుగ గురించి కూడ నేను ప్రకటణ చేయుదును. వెబ్‌సైట్ ఆధారముగా 24 వ తేదిన మనం పండుగా చేసుకుంటున్నాము. వాస్తవానికి 24వ తేదిన పండుగా కాదు కదా, శనివారం నెలవంక కనిపించదు కదా అని అనేక మంది తమ తమ అభిప్రాయాలను నాకు వ్రాస్తున్నారు. కావున నేను కమిటి సభ్యులకు ఈ విషయాన్ని వ్రాసి పంపాను. రెండు మూడు సార్లు సమావేశాన్ని ఏర్పాటు చేశాను. ఇక్కడ ఉన్నటు వంటి కొంత మంది అనుభవజ్ఞులను, మరి కొందరిని ఆ సమావేశానికి పిలువడం జరిగింది. స్వయముగా ఈ విషయాన్ని పరిశీలించమని అమీర్ గారికి కూడ తెలియజేయడం జరిగింది. ఫలితముగా వారు నాకు ఒక ప్రణాళిక పటాన్ని పంపించారు. అందులో వెబ్‌సైట్ ఆధారముగా చూసినచో అందులో పేర్కొనబడిన పెద్ద పెద్ద నగరాలలో నిజానికి 23వ తేదిన నెలవంక కనిపించదు. కాని కేవలం కొన్ని నగరాలలోనే అనగా ఫల్‌మథ్, పెనిజియన్ మరియు హెహల్ యా నగరాలలో 23వ తేదిన కంటికి నెల వంక కనిపించును అని నిర్ధారణకు రావడం జరిగింది. కావున ఒక దేశంలోని ఏ ప్రాంతంలోనైన నెల వంక కనిపించినచో ఆ దేశం మొత్తము పండుగ చేసుకోవచ్చును. ముస్లిం దేశాలలో ఉన్నటు వంటి నెలవంక కమిటి సభ్యులు కూడ ఈ విధముగానే సమీక్షలు జరుపుతుంటారు. మొత్తానికి ఒకటి రెండు సార్లు సమీక్షలు జరిపిన తరువాత చివరికి ఆదివారం అనగా 24వ తేదిన ఇన్శా అల్లాహ్ పండుగా చేసుకోవచ్చునని నిర్ణయించడం జరిగింది.

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

## జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో ప్రవేశ ప్రకటన

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం 1906లో "ధార్మిక శాఖ"ను ప్రారంభించిరి. అనంతరం అది జామిఅ అహ్మదియ్య (ధార్మిక కళాశాల)గా మారెను. ధార్మిక పండితులను, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుట దీని ఉద్దేశము. గత 114 సం॥ల నుండి ఈ జామిఅ నుండి వందలాది పండితులు, ముబల్లిఘీన్లు విద్యాభ్యాసం చేసి దేశ, విదేశాలలో ప్రచార బాధ్యతలు అందించిరి. నేటికి కూడ అందించుచున్నారు. అల్‌హందులిల్లాహ్. ఇన్శాఅల్లాహ్ ఈ పరంపర సదా కొనసాగును. ఈ పరంపరను కొనసాగించుటకు ప్రతి సం॥ జామిఅ అహ్మదియ్యలో విద్యార్థులకు ప్రవేశం కల్పించబడును. కనుక ప్రవేశము కొరకు ఉత్తరము వ్రాసి ప్రవేశ పరీక్ష Model Papers & Pattern తెప్పించుకోగలరు. తమ ప్రాంత ముబల్లిఘ్/ముఅల్లిమ్ గారితో పాఠ్యాంశము ప్రకారము మంచిగా సిద్ధము కాగలరు. ప్రవేశ నిబంధనలు ఇట్లు గలవు.

**(1)** ఔత్సాహికుడు కనీసం 10వ తరగతి ఉత్తీర్ణుడగుట అనివార్యము. 10వ తరగతిలో కనీసం 50% మార్కులు పొందిన విద్యార్థులకే ప్రవేశము లభించును.

**(2)** ప్రవేశ పత్రమును జాగ్రత్తగా పూరించి 15 జూలై 2020 వరకు ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌కు రిజిష్ట్రి ద్వారా పోస్టు చేయవలెను. జామిఅ అహ్మదియ్య కార్యాలయము ప్రవేశ పత్రమును నిశితంగా పరిశీలించి ఔత్సాహిక విద్యార్థునికి వ్రాతపూర్వకముగా లేదా ఫోన్ ద్వారా సమాచారమందించును. సమాచారము అందిన యెడల 1 ఆగస్టు 2020 వరకు ఖాదియాన్ చేరవలెను.

**(3)** 10వ తరగతి ఉత్తీర్ణులైన వారికి వయసు 17 సం॥లు, ఇంటర్మీడియేట్ ఉత్తీర్నులైన వారికి 19 సం॥లు మించరాదు. వయసు విషయములో పవిత్ర ఖుర్‌ఆన్ (హుఫ్ఫాజ్) కంఠస్తులకు మినహాయింపు ఇవ్వబడును.

**(4)** ప్రవేశ ఓత్సాహికులకు 3 ఆగస్టు 2020 తేదీన ఉ॥ 9 గం॥లకు జామిఅ అహ్మదియ్య ఖాదియాన్‌లో వ్రాత పరీక్ష నిర్వహించబడును. ఇందులో పవిత్ర ఖుర్‌ఆన్, హదీస్, ఇస్లాం, అహ్మదియ్యత్, ధార్మిక విషయములు, అరబ్బి, ఉర్దు, గణిత శాస్త్రము, అంగ్లము, జనరల్ నాలెడ్జ్ మొ॥ గురించి సంక్షిప్త ప్రశ్నలు ఇవ్వబడును. వ్రాత పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఇంటర్‌వ్యూ నిర్వహించబడును. అందులో పవిత్ర ఖుర్‌ఆన్ నాజిరహ్, ఉర్దు పుస్తకము, ఆంగ్ల పత్రిక చదివించబడి వినబడును. ఇంకా ధార్మిక విషయములు, జనరల్ నాలెడ్జ్, విద్యార్థుని ఆసక్తి తెలుసుకొనుటకు ప్రశ్నలు అడుగబడును.

**(5)** ఇంటర్‌వ్యూలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు నూర్ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించబడును. వైద్య పరీక్షలో సంతృప్తికర నివేదిక వచ్చిన ఔత్సాహికులకు జామిఅలో అహ్మదియ్యలో షరతులతో కూడిన ప్రవేశము కల్పించబడును. అనంతరం ఎప్పుడైనా విద్యార్థి జామిఅ అహ్మదియ్య విద్యాభ్యాస సమయములో అనాసక్తి, నిర్లక్ష్యము లేదా జామిఅ అహ్మదియ్య, హాస్టల్ నిబంధనలకు విరుద్ధముగా వ్యవహరించినచో అతన్ని జామిఅ నుండి తొలగించబడును.

**(6)** గౌ॥ అమీర్లు, అధ్యక్షులు, ముబల్లిఘీన్లు, మఅల్లిమీన్ గార్లతో మనవి చేయునది ఏమనగా మంచి, నిపుణులైన విద్యావంతులు, ముబల్లిఘీన్లను సిద్ధము చేయుటకు చురుకైన, ప్రతిభ గల, ధార్మిక సేవ చేయు ఉత్సాహము, సత్కార్య స్వభావము గల విద్యార్థులను ఎంపిక చేసి ప్రవేశ పాఠ్యాంశము ప్రకారము మంచిగా చదివించి నిర్ణీత తేదీన ఖాదియాన్‌కు పంపగలరు.

**సంప్రదింపులకు ఫోన్ నంబర్లు:**

01872-500102, 09646934736, 09463324783

**సూచన:** ప్రవేశ పత్రములో ఔత్సాహిక విద్యార్థి తన టెలిఫోన్ నం. లేదా మొబైల్ ఫోన్ తప్పక వ్రాయవలెను. ఇటులనే తమ జమాఅత్ అధ్యక్షుల వారి టెలిపోన్ నం., మొబైల్ నం. కూడ వ్రాయవలెను.

(ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్)

(గత సంచిక తరుపరి రిపోర్ట్)

పాశ్చాత్య దేశాలలో ఎక్కువ శాతం మరణాలు గుండెజబ్బులతోనే సంభవిస్తుంటాయి. వారి శరీరంలోని రక్త నాళాలలో అనగా దమనులలో క్రొవ్వు పేరుకొని పోతుంది. ఫలితముగా అవి పాడైపోతుంటాయి. అలా నెమ్మది నెమ్మదిగా రక్త ప్రసరణ ఆగిపోతుంది. ఒకవేళ అవి గుండెకు చెందిన నాళాలు అయినచో గుండె పోటు వస్తుంది. ఒకవేళ మెదడుకు చెందిన నాళాలు అయినచో పక్షవాతం వస్తుంది. కావున వాటిని గూర్చి ఒక క్రమ పద్ధతిలో తెలుసుకుందాము. ఒకవేళ ఏదేని రక్త నాళపు అంచు రంధ్రము పడినచో అక్కడ ప్లెట్ లెట్స్ ప్రోగు అవుతాయి. రక్త నాళాలు అనేక కారణాల వలన పాడైపోతుంటాయి. వాటిలో ఒక కారణం క్రొవ్వు పెరిపోవడం. ఇది రక్తంలో చెక్కర శాతం ఎక్కువగా ఉండడం వలన మరియు సిగరేట్ త్రాగడం వలన పెరిగిపోతుంది. అప్పుడు ప్లెట్‌లెట్స్ చెడిపోయిన రక్త నాళాల గోడ వద్ద ప్రోగై ఆ రంధ్రాన్ని మూసివేయుటకు ప్రయత్నిస్తాయి. ఆపై తమలో నుండి అనేక రకాలైన ప్రోటీన్స్‌ను బయటికి తీస్తాయి. వాటిని అవి గతంలోనే నిలువ చేసుకొని ఉంటాయి.

ఈ ప్రక్రియలో భాగంగా మోనోసైటీస్ మన ప్లెట్‌లెట్స్ వైపు తమ గమణాన్ని మార్చుకొంటాయి. ఫలితముగా మైగ్రేషన్ ప్రక్రియ ప్రారంభ మవుతుంది. అప్పుడు అదంతయు రక్త నాళపు గోడలోకి చేరిపోతుంది. ఆ సమయంలో మైక్రోఫేజెస్‌గా పరివర్తనం చెందిన మోనోసైటీస్ మరియు ప్లెట్‌లెట్స్ ఆ క్రొవ్వును తినేసి ఫామ్ సెల్స్‌గా మారిపోతుంటాయి. అలా అవి తమలో క్రొవ్వును ప్రోగు చేసుకుంటాయి. ఏ స్థాయి మేరకు క్రొవ్వును అవి ప్రోగు చేసుకుంటాయో ఆ స్థాయి మేరకు అవి లావుగా అవుతుంటాయి. అలా రక్తనాళాలను ఇంకా ఇరుకుగా చేస్తాయి. ఈ ప్రక్రియ వలన జరిగే అతి పెద్ద నష్టము ఏమిటనగా, రక్తపు ప్రవాహం తగ్గిపోతుంది.

మరల ఆ విద్యార్థి ఈ విధముగా తెలిపెను: ఈ క్రమంలో మేము చేసిన పరిశోధన ఏమిటనగా, రక్త నాళాన్ని ఇరుకుగా చేసి గుండే జబ్బులకు కారణమవుచున్న ఈ ప్రక్రియను మనం అడ్డుకోవచ్చునా?. ఇందుకు రెండు విధానాలు గలవు. మొదటిది ప్లెట్‌లెట్స్‌లో నుండి ప్రొటీన్స్ వెలువడడంతోనే ఏదేని ఔషదం వలన వాటిని అంతమొందించాలి. రెండవది అలా కానిచో మోనోసైటీస్ లో ఉన్నటు వంటి వాటి రెసిప్టార్స్‌ను మూసివేయాలి. ఈ రెండు విధానాలను మేము అంటీ బాడీస్ మందుల ద్వారా పరీక్షించి చూశాము. ఫలితముగా వాటిని అడ్డుకోవడం వలన మోనోసైటీస్‌ను తక్కువ మోతాద్‌లో వెలువడునట్లు అడ్డుకోవచ్చునని, ఫామ్ సెల్స్‌ల ఉత్పత్తిని తగ్గించ వచ్చునని తెలిసింది. ప్రస్తుతానికి ఈ పరిశోధన ప్రారంభదశలోనే గలదు. కావున మొదటి మందు మార్కెట్‌లోకి రావడానికి సమయం పట్టవచ్చును. అందువలన తక్కువ క్రొవ్వు ఉన్నటు వంటి అహారాన్ని తీసుకుంటూ, సిగరేట్ త్రాగకుండా ఉంటూ, వ్యాయామం చేసినచో గుండెజబ్బుల నుండి కాపాడు కోవచ్చును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెలిపారు:

సిగరెట్ నుండి దూరముండడం. వ్యాయమం చేయడం, తక్కువ క్రొవ్వు ఉన్నటువంటి ఆహారాన్ని తీసుకోవడం వంటివి చేయాలి. దక్షిణ అమెరికాలో ప్రజలు క్రొవ్వుతో పాటు ఎద్దులు, బర్రెల మాంసంను కూడ తింటారు. కాని వారు ఆ ప్రాంతములో చాలా కష్టమైన పనులు చేస్తుంటారు. అమెరికాలోని కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకించి మెక్సికోలో రెడ్ ఇండియన్‌లు ఉన్నారు. వారిలో గుండే జబ్బులు తక్కువగా ఉంటాయి. వారిలో కూడ క్రొవ్వు శాతం తక్కువగానే ఉంటుంది. పరిశోధన చేయగా తెలిసిన విషయమేమనగా అక్కడి ప్రజలు ఎక్కువగా పెరుగు సేకరిస్తుంటారు. రెండవది జైతూన్ నూనెను వాడుతుంటారు. జైతూన్ నూనే ఎక్కువగా ఉండే ప్రాంత ప్రజలలో గుండె జబ్బులు చాల తక్కువగా ఉంటాయి. ఎవరైన ఏ పని చేయకుండా ఇంట్లో తింటూ కూర్చున్నచో తప్ప మరెవరికి గుండె జబ్బులు ఉండవు. నేటి కాలంలో సౌకర్యాలు అధికముగా అందుబాటులో ఉన్నాయి. ఇక్కడి నుండి కొద్ది దూరం వెళ్ళటకు కూడ ఇక్కడి ప్రజలు కార్లలో బయటికి వెళ్ళుతారు. పూర్వకాలంలో సుదూర ప్రయాణాలను కూడ కాలి నడకనే చేసేవారు.

నేను ఘానాలో ఉన్నప్పుడు అక్కడ ఒక అహ్మదీయుడు నాకు ఇలా తెల్పినాడు. వారి తండ్రి గారు తమ పనిపై తక్కువలో తక్కువగా నెలకు రెండు సార్లు మరల తమ బంధువులను కలుసుకోవడం కోసం సుదూర ప్రయాణాలు చేసేవారు. వారు చేసే ప్రయాణాల దూరం సుమారుగా 70 మైళ్ళు ఉండేది. ఆ కాలపు ప్రజలు తినేవారు, త్రాగే వారు, వ్యాయామం చేసేవారు. పైగా నడిచేవారు. కాని నేటి కాలంలో మనం తినగానే కారులో కూర్చొని ఇంటికి చేరుకుంటాము. పైగా ఎంత పెద్ద కారు ఉంటే అంత గొప్పతనంను చూపించుటకు ప్రయత్నిస్తుంటారు. మా వద్ద ఇంత పెద్ద కారు ఉందని ప్రచారం చేస్తుంటారు. అంతేగాని మనం కారులో కూర్చొని ఇతరులపై గొప్పతనం చూపించుటకు చేసే ప్రయత్నంలో మన ఆరోగ్యాన్ని మనమే చెడగొట్టుకుంటున్నామని అర్థం చేసుకోవడం లేదు. అందుకే సైకిల్ తొక్కడం, వ్యాయామం చేయడం వంటివి చేయాలి. పట్టణాలలో గుర్రపు స్వారి మీరు చేయలేరు. చివరికి సైకిల్ తొక్కడమైన చేయండి. విద్యార్థు ఎక్కువ శాతం సైకిల్ తొక్కడంను అలవాటు చేసుకున్నచో చాలా ప్రయోజనాలు చేకూరును. యూ.కేలో చాలా మంది విద్యార్థులకు సైకిల్ తొక్కడమంటే చాలా ఆసక్తి గలదు. కొందరికి ఆ అలవాటు పిచ్చిగా మారింది. అలాంటి విద్యార్థులలో అనేకులు 10 నుండి 20 కిలోల బరువును తగ్గారు. ఫలితముగా వారి ఆరోగ్యము కూడ మెరుగైపోయినది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు:

పొగత్రాగేవారు ఎంత పిచ్చిగా వ్యవహరిస్తున్నారనగా, ఇది ప్రాణాంతకం అని వ్రాసిన కూడ త్రాగుతుంటారు. అందుకే అహ్మదీయ యువకులు పొగ త్రాగేవారిని నచ్చజెప్పి, బుజ్జగించి వారిని పొగ త్రాగకుండా చేయు ఒక కార్యక్రమమును కొనసాగించాలి. ఇది మీ ప్రాథమిక పరిశోధన. ప్రస్తుతం మీరు గుండెను తెరుచుట కోసం ఎంజోప్లాస్టి చేస్తుంటారు. కొన్ని సందర్భాలలో మూలలు ఉన్న చోట ఇది కూడ కష్టతరమే అవుతుంది. అందుకు ఆ యువకుడు "హుజూర్ ఆ ప్రాంతములో బాలోనింగ్ చేస్తారని" వివరణ


**హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము**

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేము అతనిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ స్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు "నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించినాను" అని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఆసక్తి గలవారు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారాసంప్రదించి ఉచితముగా పొందగలరు.

Postal Address: Muhammad Javed Ahmad, H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital, BARKATPURA, KACHIGUDA, 500 027.
Mobile:98663 58609,75693 58609, email: javidashu123@gmail.com

ఇచ్చాడు. మరల హుజూర్ అన్వర్ ఈ విధముగా తెల్పినారు: బాలోనింగ్‌లో కష్టతరమైనచో అప్పుడు బైపాస్ సర్జరీ చేస్తారు.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విషయాన్ని వివరిస్తూ స్టెమ్ సెల్స్‌లను కూడ విశదీకరించి చూచు ప్రక్రియ ప్రారంభమైనదని తెల్పినారు.

అందుకు ఆ యువకుడు కూడ " హుజూర్ ! అవును. సుమారుగా ఆ ప్రక్రియ కొనసాగుతున్నది. కాని కరోనరి హార్ట్ డిసెజ్‌ల కోసం తక్కువ శాతం. కాని గుండె చుట్టు ఉండే కండల బలహీనతను దూరం చేయుట కొరకు స్టెమ్ సెల్స్‌ను అధికముగా ఉపయోగిస్తున్నారు. ఇలా పాకిస్తాన్‌లో మరియు రబ్వాలో కూడ చికిత్స చేస్తున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్‌అజీజ్ గారు మరల ఇలా తెల్పినారు: గుండె జబ్బులు ఉన్నవారికి సహరి సమయంలో ఎక్కువగా ఇబ్బంది కల్గుతుందని చెప్పుకొస్తున్నారు. డాక్టర్ నూరి గారు ఈ విషయమై ఒక వ్యాసాన్ని వ్రాసారు. వారు ఆ వ్యాసంలో అలా బి జికిరిల్లాహి తత్‌మ ఇన్నల్ ఖులూబ్ అను పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తిని ఆధారము చేసుకొని ఈ విధముగా వ్రాసారు. తహజ్జుద్ నమాజ్ కొరకు మేల్కొనేవారిలో మరియు నమాజ్ తరువాత కొంత సమయమైన వ్యాయమం చేయువారిలో ఈ గుండె జబ్బుల శాతం తక్కువగా ఉంటుంది.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెల్పినారు: వైద్యశాస్త్రములో చాలా తక్కువ మంది విద్యార్థులు ఉన్నారు. కేవలం 2.4% మాత్రమే. అందుకు సెక్రటరి తాలీమ్ గారు సమాధానమిస్తూ హుజూర్ ఎక్కువ మంది యువకులు ఇంజనీరింగ్ వైపు ఆసక్తిని కనబర్చుతున్నారు అని తెలుపడం జరిగింది. అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇట్లు తెల్పినారు: ఇంజనీరింగ్ వైపు ఆసక్తి ఉన్నచో ఎన్ని భవనాలు వీరు నిర్మించగలరు. ప్రజలు ప్రాణాలతో ఉన్నప్పుడే కదా భవనాలలో ఉండేది. సౌకర్యాలు ఎక్కువగా కల్పించడం జరుగుతుంది. కాని ప్రయత్నాలు చేయడం లేదు. అహ్మదీయ యువకులలో అధికులు వైద్యరంగం వైపు ఆసక్తిని కనబర్చాలి.

మరొక యువకుడు పరిశోధనను వినిపించిన యువకుడిని కొన్ని ప్రశ్నలు అడుగుతూ ఇలా అన్నాడు. నా మొదటి ప్రశ్న ఏమిటనగా, కేవలం రెండు రకాల ప్రొటెన్స్‌లనే మీరు టార్గెట్‌చేస్తున్నారు. మీరు ఆ రిసప్టర్‌జ్‌నే టార్గెట్ చేస్తున్నారు. పైగా ఇవి అన్ని రకాల సెల్స్‌లలో మనకు కనిపిస్తాయి. అలాంటప్పుడు మీరు ఈ రిసప్టర్‌జ్‌ను ఎలా మూసివేయగలరు?.

అందుకు ఆ పరిశోధకుడు ఇలా సమాధానమిచ్చెను. సాధారణముగా రిసప్టర్‌జ్ యొక్క సంఖ్యను కూడ చూసుకోవలసిన అవసరం ఉన్నది. మొత్తానికి మోనోసైటెస్‌లో వీటి సంఖ్య గణనీయముగా గలదు. అదే విధముగా రిసప్టర్‌జ్ కూడ అధికముగానే గలవు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెల్పినారు: అల్లాహ్ తాలా అనవసరముగా ఏ వస్తువును సృష్టించలేదు. బహుశా ఒక రిసప్టర్‌జ్‌ను మూసివేయవలసి వచ్చినప్పుడు వ్యాధి నిరోధక శక్తి కూడ పని చేస్తుంది. కొంత మేరకు అది నిరోధిస్తుంది. ఎక్కువ నష్టము ఎవరు చేకూర్చుతున్నారు అనేది ముఖ్యముగా చూడాలి. ముందుగా దానిని టార్గెట్ చేయాలి. దానిని టార్గెట్ చేయడం వలన బహుశా వ్యాధి నిరోధక శక్తి తన పనిని ప్రారంభించి, నష్టాన్ని కల్గించే వాటిని నిలువరించవచ్చును.

ప్రశ్నఅడిగిన విద్యార్థిని హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు నీవు డాక్టర్‌వా? అని ప్రశ్నించారు. అందుకు ఆ విద్యార్థి నేను మాలిక్యూలర్ సైన్స్‌లో మాస్టర్ డిగ్రి చేశాను అని సమాధానము ఇచ్చెను.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మరల ప్రశ్నించగా, ఆ విద్యార్థి " నేను ప్రోస్టేయిట్ క్యాన్సర్" విభాగంలో పని చేయుచున్నాను. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఆ విద్యార్థితో ఆ విభాగంలో ఎలాంటి పరిశోధన చేస్తున్నారు?. బహుశా ఆ వ్యాధి 40 నుండి 45 సంవత్సరాల వయస్సు ఉన్నటు వంటి వారి మధ్యలో వస్తుంది కదా!.

అందుకు ఆ విద్యార్థిఇలా సమాధానమునిచ్చాడు. పశ్చిమ దేశాలలో మన దేశాల కంటే ప్రోస్టెయిట్ క్యాన్సర్ అధికముగా ఉన్నది. మనం ఆసియా ఖండానికి చెందినవారు. కావున మన జన్యూవులలో ప్రొస్టెయిట్ క్యాన్సర్ జన్యువులు తక్కువగా ఉంటాయి. నేను ఎండ్రోజన్, పురుష హార్మోనుల విభాగంలో పని చేస్తుంటాను. దానిని మేము టార్గెట్ చేస్తున్నాము. ఎందుకనగా అది ప్రొస్టేయిట్ క్యాన్సర్‌లో కీలక పాత్రను పోషిస్తుంది. కావున దానిని మనం టార్గెట్ చేసినచో ప్రొస్టేయిట్ క్యాన్సర్‌ను మనం అడ్డుకోవచ్చును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ మరల ప్రశ్నిస్తూ ఇవియే గాకుండా మరేమైన కారణాలు ఉన్నాయా? అని అడిగారు.

అందుకు ఆ పరిశోధన చేసిన విద్యార్థి ఇలా సమాధానమిచ్చాడు. అవును ఉన్నాయి. ఎండ్రోజన్ రిసెప్టర్ ఒక రిసెప్టర్ అయినప్పటికి కాని అనేక వస్తువులు దానితో జోడించబడి యున్నాయి. అనేక సిగ్నలింగ్ పాత్‌లు ఉంటాయి. వివిధ పరిశోధకులు సిగ్నలింగ్ పాత్‌లను టార్గెట్ చేస్తుంటారు. నేను మాత్రం ఎండ్రోజన్ రిసప్టెర్‌ను మరియు వాటితో పాటు హెతో షాట్ ప్రొటీన్స్‌లను టార్గెట్ చేస్తున్నాను.

మరల హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినారు: నీవు ఒకే దానిని టార్గెట్ చేస్తున్నావా?. మరల నీవే ఆ ప్రశ్నను అతనిని కూడ అడుగుచున్నావు? వాస్తవానికి నీవు ఒకే దానిని ఎందుకు టార్గెట్ చేస్తున్నావు, మిగిలిన వాటిని ఎందుకు టార్గెట్ చేయడం లేదనే ప్రశ్న నిన్నే ప్రశ్నించడం జరుగుతుంది కదా?. అందుకు ఆ విద్యార్ది ఇలా సమాధానము నిచ్చాడు. హుజూర్ మా ముఖ్యమైన టార్గెట్ ఎండ్రోజన్ రిసిప్టెర్ మాత్రమే.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినారు: మీ ముఖ్య టార్గెట్ అయినటు వంటి ఎండ్రోజన్ రిసప్టెర్‌ను మీరు అధిక శాతం అదుపు చేసినచో వాటి ఫలితము 65 నుండి 70 శాతం వరకు అనుకూలముగా వచ్చినచో మీరు విజయం సాధించినట్లే కదా!. ఇదే మీరు అతనిని అడుగదలచినారా?. ఒకవేళ మీకు సాధ్యమైనచో మీరు విజయం సాధించినట్లే కదా!.

మరొక విద్యార్థి ఈ విధముగా వివరించాడు. నేను చేస్తున్నటు వంటి వైద్య పరిశోధన నాకు తెల్పునదేమనగా, మన శరీరంలో ఉన్నటు వంటి అమ్యూన్ కణాలు ఔషదాల ప్రభావం వలన నెమ్మది నెమ్మదిగా సరిగా పనిచేయడంను వదిలేస్తాయి. ఫలితముగా ఇంఫ్లూఎంజా వంటి రకరకాల జబ్బులు అధికముగా సోకుతున్నాయి. వాటి వలన చాలా నష్టము వాటిల్లును.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఈ విధముగా తెల్పినారు. బహుశా కొన్ని రోజుల వరకు ప్రాణాలను కాపాడుకోవచ్చును. సాధ్యమైనంత మేరకు జీవితాన్ని సరి చేసుకోవచ్చును. కొన్ని రోజులు ఎక్కువగా జీవించవచ్చును. సాధ్యమైనంత మేరకు జీవిత ప్రామాణికాన్ని మేరుగు పరుచుకోవచ్చును అని మాత్రమే అతడు అన్నాడు. అంతేగాని శాశ్వతమైన జీవితాన్ని పొందవచ్చునని అనలేదు కదా!. ఆ జీవితం పరలోకములో లభించును. అందుకోసం అల్లాహ్ తాలాను ప్రార్థించాలి. అందుకోసమే డాక్టర్ నూరీ గారు ఒక సందర్భములో ఈ విధముగా తెలిపారు: అల్లాహ్‌ను ప్రార్థించేవారు ఎక్కువలో ఎక్కువ కాలంను జీవిస్తారు. లేదా చివరికి ఎలాంటి ఆందోళనకు గురి కాకుండానే మృతి చెందుతారు.

మొత్తానికి ఈ ప్రశ్నకు సమాధానము అతనే ఇచ్చును. నేను కేవలం సాధారణమైన సమాధానమును ఇచ్చాను.

అందుకు ఆ విద్యార్థి కూడ ఇలా తెలియజేశాడు. హుజూర్ సరైన జవాబునే ఇచ్చారు. నేను కూడ ఈ సమాధానమే సరైనదని ఏకీభవిస్తున్నాను. ఇది కేవలం ప్రారంభ స్థితిలో అడ్డుకోవడం మాత్రమే. చివరికి ఎంజియోప్లాసిటి మరియు సర్జరి ద్వారనే చికిత్స చేయబడుతుంది.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్

Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 5. Thursday, 25 JUN 2020 Issue No. 26.

MANAGER
NAWAB AHMAD
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)**

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెల్పినారు: చివరికి సర్జరియే చికిత్సగా చేయబడును. లేదా హుమ్యూని సిస్టమ్‌ను పెంచునట్టి హెూమియోపతి ఔషదాలను ఉపయోగించాలి. శరీర హుమ్యూని సిస్టమ్‌ను ఉత్సాహపరుస్తుంది. ఆ తరువాత వాటి ద్వార వైద్యం చేయడం జరుగుతుంది. అందుకే ఆ వైద్యాన్ని చిహ్నాలతో కూడిన వైద్యం అంటారు. అప్పుడప్పుడు హెూమియోపతిని కూడ ఉపయోగించాలి.

ఆ తరువాత గౌ|| జహీర్ అహ్మద్ గారు తమ ప్రజంటేషన్‌ను ప్రదర్శించడం జరిగింది.

వీరు టెక్నికల్ యూనివర్సిటి ఫ్రైబెర్గ్ లో పి.హెచ్ డి విద్యార్థి. వారు తమ పరిశోధనను గూర్చి తెల్పుచూ నేను పరమాణువు కణాల ద్వారా వెలువడే ఎక్కువ మోతాదుకు చెందిన రేడియేషన్ వ్యర్థాలపై పరిశోధనలు చేస్తున్నట్లు తెల్పినారు. ఏ సామాగ్రి ద్వారా కానిస్టర్ తయారు చేసినచో ఉత్తమము మరియు దానిలో ఎచ్ ఎల్ ఆర్ డబ్ల్యూ వేసి ఎక్కువ కాలం ఎలా నిలువ చేయవచ్చును అనే ఆంశంపై పరిశోధన చేస్తున్నాను. ఈ క్రమములోనే మరల నేను సిలికన్ కార్బయిడ్‌పై కూడ పరిశోధన చేస్తున్నాను.

ఎచ్. ఎల్. ఆర్. డబ్ల్యూ అనే ఇంధనమును న్యూక్లియర్ రియాక్టర్స్‌లో ఉపయోగిస్తారు. ఈ ఇంధనము పొడుగాటి ఇనుప చువ్వల రూపంలో ఉంటుంది. ఈ చువ్వలను న్యూక్లియర్ రియాక్టర్స్‌లో ఉపయోగించిన తరువాత బయటికి తీసినప్పుడు చాలా వేడిగా మరియు అధిక రేడియేషన్ కల్గి ఉంటాయి. వాటి ఉష్ణోగ్రత గంటలకు 10 వేల రేమ్స్ ఉంటుంది. దాని తాపంను ఈ విధముగా కూడ అంచనా వేసుకోవచ్చును. ఒక వేళ మానవుని శరీరానికి కేవలం 100 రెమ్స్‌ల ఉష్ణోగ్రత గల రేడియేషన్ చేకూరినచో కేవలం ఒక గంటలోనే అతడు మరణిస్తాడు.

అందుకే ఆ ఎచ్.ఎల్. ఆర్. డబ్ల్యూ ను న్యూక్లియర్ రియాక్టర్స్ నుండి బయటికి తీసిన వెంటనే చాలా లోతుగా ఉన్నటువంటి నీటి గుంతలలో వాటిని వేస్తారు. ఆ గుంతల లోతు తక్కువ తక్కువలో 40 ఫీట్లు ఉంటుంది. దాని ఉద్దేశమేమనగా, అందులోని వ్యర్థాలను చల్లార్చవలెను. అలా దాని రేడియేషన్ శక్తిని తగ్గించాలి. ఆ గుంతలలో ని నీటిలో ఈ వ్యర్థాలను సుమారుగా అతి తక్కువగా భావించినను 9 లేదా 10 నెలల వరకు చల్లార్చడం జరుగుతుంది.

అన్ని రోజులు నీటిలో ఉన్నప్పటికి ఆ వ్యర్థాలలో ఎక్కువ తాపం ఉన్నటువంటి భాగాలను మరల ఉపయోగిస్తారు. దానినే రిప్రొసెసింగ్ అంటారు. మిగిలిన భాగాలను గాజుతో కలిపి కరిగించి గట్టిగా తయారు చేస్తూంటారు. తద్వారా నేల క్రింది భాగంలో ఉన్న నీటిని పీల్చుకోకుండా జాగ్రత తీసుకుంటారు. ఈ ప్రక్రియనే విట్రిఫికేషన్ అని పిలుస్తుంటారు.

ప్రియమైన హుజూర్! ఈ ప్రక్రియ తరువాత ఎచ్.ఎల్.ఆర్. డబ్ల్యూ ను రాగి లేదా స్టీల్‌తో తయారు చేయబడిన తెరలలో వేసి భూ క్రింది భాగంలో పూడ్చివేయడం జరుగుతుంది. ఈ పూడ్చివేయు గుంతల లోతు సుమారు అతి తక్కువలో 500 మీటర్ల వరకు ఉంటుంది.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విషయమై వివరణ కోరారు: ఆ ఇనుప చువ్వలతో పని పూర్తి అయినప్పుడు, ఆ ఇంధనాన్ని వాడిన తరువాత దానిని నాశనం చేయడం కోసం భూమిలో పాతి పెట్టుతారా?. అలాంటప్పుడు ఆ అవసరం లేని వస్తువులను ఎందుకు తయారు చేస్తుంటారు?.

అందుకు జహీర్ గారు ఇలా సమాధానమిచ్చారు: దాని నష్టము అధికముగా ఉన్నదనే విషయాన్ని ఈ మధ్యనే ప్రపంచము గుర్తించింది. అందుకే దాని నుండి ఎలా బయట పడాలని చూస్తున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మరల ఇలా ప్రశ్నించారు: వాటిని ఏ కంస్ట్రోల్‌లో మడిచి భూమిలో పూడ్చివేస్తారో అవి రేడియేషన్ బయటికి రాకుండా నిలువరించగలవా?.

అందుకు జహీర్ గారు మరల ఇలా సమాధానమిచ్చారు. ఇప్పుడు మనం ఎదుర్కొంటున్న అతి పెద్ద సమస్య ఏమిటనగా వ్యర్థాలు కూడ చాలా అధిక రేడియేషన్ కల్గి ఉంటాయి. అందువలన రాగి మరియు స్టీల్ దుప్పట్లు కూడ త్వరగా కరిగిపోతుంటాయి. ఒక సర్వే ప్రకారం 250 నుండి 300 సంవత్సరాల వరకు అవి పూర్తి స్థాయిలో కరిగి పోతుంటాయి. పైగా ఈ వ్యర్థాలకు ఉన్నటు వంటి రేడియేషన్ శక్తి సుమారు 500 నుండి 1000 సంవత్సరాల వరకు ఉంటుంది. దీని అర్థం కార్నిస్టర్స్ (దుప్పటి వంటివి ) పూర్తి స్థాయిలో కరిగి పోయినతరువాత రేడియేషన్ శక్తి ప్రకృతిలో కలసిపోయి మానవులపై, జీవరాశుల జీవన విధానాలపై ప్రభావంను చూపుతాయి. కావున ప్రస్తుతం ఆ వ్యర్థాల రేడియేషన్‌ను తక్కువలో తక్కువగా 500ల సంవత్సరాల వరకు అదుపు చేయునట్టి దుప్పట్లను ఏ పదార్థాలతో తయారు చేయాలి అని ఆలోచిస్తున్నారు.

మా పరిశోధన బృందం ప్రస్తుతం సిలికాన్ కార్బయిడ్‌పై పరిశోధనలు చేస్తుంది. మా దృష్టిలో కార్నిస్టర్స్‌ను తయారు చేయడానికి సిలికాన్ కార్బయిడ్‌యే శ్రేష్టమైన పదార్థం. ఒకవేళ మనం దీని ప్రత్యేకతలపై దృష్టి సారించినచో మనకు ఈ క్రింది విషయాలు అర్థమవుతాయి.

1, రాగి మరియు స్టీల్ కన్న దీని శక్తి ఎన్నో రెట్లు ఎక్కువ. ఎందుకనగా ఇందులో కోవలెంట్ బోండ్ గలదు.

2, ఇది చాలా కాలం వరకు రేడియేషన్‌ను నిలువరించు సామార్థ్యంను కల్గి యున్నది. ఎందుకనగా దీనిపై ఆసిడ్ మరియు బాసే ఎలాంటి ప్రభావంను చూపలేవు.

3, ఇవియే గాకుండా వీటికి ఎలాంటి పగుల్లు ఏర్పడవు. ఫలితముగా వెలువడే గ్యాస్‌కూడ బయటికి రాదు.

4, అన్నింటిని మించిన మరో ప్రత్యేకత ఏమిటనగా దీని ముడి పదార్థమైన ఇసుక మరియు కార్బన్ అన్ని చోట్ల సులువుగా, తక్కువ ధరలో కూడ లభ్యమవుతాయి.

(తదుపరి సంచికలో చదువగలరు)

## ఉపదేశము : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం

**“ మీరు నా ఈ మాటలను బహుశ ఎక్కడా విను భాగ్యము లేని ఒక వ్యక్తి వాగ్మూలాలుగా భావించి, ఆదర్శప్రాయముగా నిలుచునట్లుగా వాటిని ఆచరించుము......... ఒకవేళ మీరు ఇలా నడుచుకోలేక పోవుచున్నచో, ఆచరించలేక పోవుచున్నచో ఈ జమాఅత్‌లో చేరడం వెనుక ఉన్న మీ ఉద్దేశం ఏమిటో నాకు తెల్పండి?. నేను చాటు మాటు మార్పును ఆశించడం లేదు. బహిర్గతమైన మార్పును ఆశిస్తున్నాను.” (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 125)**

**SUFI AHMAD** **Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz